జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


కృష్ణ బుధవారం 1 ఏప్రిల్ 2026 సంపుటి : 01 సంచిక : 68 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# అమరావతిపై కేంద్రం చట్టం

- దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అమరావతిపై కేంద్రం చట్టం చేస్తోందని దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశం
- గత పాలకులు మూడు ముక్కలాట ఆడి రాజధాని లేకుండా చేశారు



**అమరావతి**

అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టం చేస్తోందని, దీన్ని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు. గత పాలకులు 3 రాజధానులతో మూడు ముక్కలాట ఆడి రాజధాని లేకుండా చేసారని, పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు రాజధానికి చట్టంతో మంచి అవకాశం కదురుతుందని వెల్లడించారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని వివరించారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజధానిపై వైఎస్సార్సీపీ చేస్తోన్న అనవసర విమర్శలను తిప్పికొట్టాలని నీచులు నేర చరిత్ర ఉన్నవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు తెలిపారు. - మిగతా3లో



## గతంలో ఐటీ ఇప్పుడు క్వాంటం
# కంప్యూటింగ్

- ఫస్ట్ మూవర్ ఎప్పుడూ అడ్వాంటేజే'
- సచివాలయంలో క్వాంటం వ్యాలీ
- క్వాంటం హార్డ్‌వేర్ ఉత్పత్తి ఎకోసిస్టమ్‌పై సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- కార్యక్రమానికి హాజరైన నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి

**అమరావతి**

భవిష్యత్తు అంతా ఇక క్వాంటం కంప్యూటింగ్ దేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకుని అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ)ని ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు. సచివాలయంలో అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం హార్డ్‌వేర్ ఉత్పత్తి ఎకోసిస్టంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్వాంటం మిషన్ ద్వారా చేపట్టిన కార్యాచరణను ఏపీ తొలిగా అందిపుచ్చుకుని - మిగతా3లో



## అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయి

- పశ్చిమాసియాలో యుద్ధం వేళ దలైలామా కీలక వ్యాఖ్యలు
- ప్రముఖ బౌద్ధమత గురువు దలైలామా కీలక వ్యాఖ్యలు
- పశ్చిమాసియా యుద్ధంపై స్పందించిన నోబెల్ గ్రహీత
- యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో శాంతి కోసం పోప్ లియో 14 చేసిన విజ్ఞప్తిని సమర్థించిన దలైలామా



## బంగాల్‌లో ఓటర్ల హక్కులకు ముప్పు

- ఈసీ చర్యలపై మమత ఫైర్
- ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారన్న ఆరోపణ
- ఈసీకి లేఖ రాసిన మమతా బెనర్జీ
- ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను చేర్చే ప్రయత్నం చేస్తున్న బీజేపీపై విమర్శలు

## ప్రపంచ మార్కెట్‌లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్‌గా భారత్

- గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ
- ఇది కేవలం పారిశ్రామిక విధానం మాత్రమే కాదు, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని వెల్లడి



## ఎల్‌డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారు

- కేరళలోని కన్నూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ
- భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశ భవిష్యత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ తాకట్టు పెట్టారని ఆరోపణ
- సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు బీజేపీతో జత కట్టారు
- శబరిమల గోల్డ్ స్కాంపై మోదీ మాట్లాడరేం?





## బంగాల్‌లో రాజకీయ వారసులదే హవా

- టికెట్ల కేటాయింపులో వారికే పెద్దపీట
- అన్ని పార్టీలదీ అదే బాట
- టికెట్ల కేటాయింపులో రాజకీయ వారసులకే పెద్దపీట
- వామపక్షాలు, బీజేపీ సహా అన్ని పార్టీలదీ అదే బాట
- బంగాల్‌లోనూ మారిపోయిన రాజకీయ ముఖచిత్రం
- ఒకప్పుడు విద్యార్థి, కార్మిక, ప్రజా ఉద్యమాల నుంచి నేతల ఎదుగుదల

## మెరుగైన ప్రజారోగ్యం కోసం
# గ్రామసభలు, క్యాంపులు

- 5 పిల్లర్లతో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ'
- సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు ఆదేశం



**అమరావతి**

మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సీఎస్ సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు. - మిగతా3లో

# ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా



- 'ప్రజాదర్బార్'లో నారా లోకేశ్
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు
- వైద్య సహాయం నుంచి భూసమస్యల వరకు వినతుల వెల్లువ
- మసీదు నిర్మాణం, పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరిన ప్రజలు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చేపట్టిన 'ప్రజా దర్బార్' నిర్విరామంగా కొనసాగుతోంది. ప్రజల కష్టాలను నేరుగా విని, వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపేందుకు ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో 86వ రోజు ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సామాన్య ప్రజలు, రైతులు, టీడీపీ కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, అర్జీలను స్వీకరించి అభయం ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, అత్యవసర వైద్యం అవసరమైన వారు మంత్రి లోకేశ్ వద్దకు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఎ.అరవింద్ అనే యువకుడు - మిగతా3లో



## 35 ఏళ్ల తర్వాత 2 స్థానాల్లో మరో అగ్రనేత పోటీ

- జయలలిత బాటలో హీరో విజయ్- 1950లో మొదలైన ట్రెండ్
- తమిళనాడులో 2 స్థానాల్లో పోటీచేసే ట్రెండ్‌కు జయలలిత శ్రీకారం
- ఈసారి పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల్లో బరిలోకి విజయ్
- ఏ స్థానంలో గెలుస్తారనే దానిపై వాడివేడి చర్చ



## అమరావతి చట్టబద్ధత బిల్లు

- నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్ర హోంశాఖ
- నేడు పార్లమెంటు ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు
- ముందుగా లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్ర హోంశాఖ

# ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

-మొదటిపేజీ తరువాయి

మంత్రిని కలిశాడు. తన తండ్రి తీవ్రమైన బ్రెయిన్ సంబంధిత వ్యాధితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలిపాడు. వైద్యానికి భారీగా ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

**మౌలిక సదుపాయాల కల్పనపై వినతులు**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై పలువురు అర్జీలు సమర్పించారు. వైద్యం, ప్రార్థనా మందిరాల నిర్మాణానికి సాయం కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఆర్.చంద్రంపాలెం గ్రామానికి చెందిన డి.తేజ మంత్రిని కలిశారు. తమ గ్రామంలో వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే అక్కడ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్?సీ) నెలకొల్పాలని కోరారు. అలాగే, అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన జామియా మసీదు కమిటీ సభ్యులు లోకేశ్?ను కలిశారు. తమ గ్రామంలోని మసీదు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని వివరించారు. నూతన మసీదు నిర్మాణానికి ప్రభుత్వం తరఫున తగిన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి**

భూముల ఆన్‌లైన్ నమోదు సమస్యలు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగలేక విసిగిపోయిన సామాన్యులు కూడా ప్రజాదర్బార్‌కు వచ్చారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట గ్రామానికి చెందిన మన్నేపల్లి రజని మంత్రికి తన సమస్యను విన్నవించారు. తనకు వారసత్వంగా 0.36 ఎకరాల వ్యవసాయ భూమి సంక్రమించిందని తెలిపారు. అయితే ఆ భూమిని రెవెన్యూ రికార్డుల్లో, ఆన్‌లైన్‌లో నమోదు



చేయడంలో జాప్యం జరుగుతోందని వాపోయారు. వెంటనే అధికారులను ఆదేశించి తగిన న్యాయం చేయాలని కోరారు.

**సైకిల్ యాత్ర చేసిన యువకుడికి సత్కారం**

ఈ ప్రజాదర్బార్‌లో ఒక ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు బోయ మంజునాథ్ అనే యువకుడు సాహసోపేత యాత్ర చేపట్టాడు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నుంచి రాజధాని అమరావతి వరకు ఏకంగా 713 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కుకుంటూ వచ్చాడు. ఈ సందర్భంగా మంజునాథ్ మంత్రి లోకేశ్‌ను కలిశారు. యువకుడి పట్టుదలను చూసి లోకేశ్ ఆశ్చర్యపోయారు. దారి పొడవునా ఎదురైన సైకిల్ యాత్ర విశేషాలను, ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఎండలను సైతం లెక్కచేయకుండా యాత్ర చేసిన మంజునాథ్‌ను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భవిష్యత్తులో అతనికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.


**అందరికీ అభయం**

ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించిన ప్రతి అర్జీని మంత్రి లోకేశ్ స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క వినతిపత్రం బుట్టదాఖలు కాకుండా చూడాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఆయా వినతులను సంబంధిత శాఖలకు పంపి, చట్టపరిధిలో సాధ్యమైన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాధితులకు స్పష్టమైన హామీ ఇచ్చారు.

# 'గతంలో ఐటీ ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్

-మొదటిపేజీ తరువాయి

అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేసిందన్నారు. గతంలో ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్?గా వినియోగించుకుంటున్నామని గుర్తు చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ దేశ భవిష్యత్తు, దేశ ప్రగతి ప్రేరకమని తేల్చిచెప్పారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీ దిశగానూ ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్తోందని, ఇది గేమ్ చేంజర్?గా మారుతుందన్నారు. మైక్రో గ్రిడ్స్ ద్వారా విద్యుత్ రంగంలోనూ పెద్ద ఎత్తున వ్యయం తగ్గించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీనే సరఫరా చేస్తాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్స్ ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటాను సేకరించటం, రియల్ టైమ్ లో నిర్ణయాలు జరగాలని స్పష్టం చేశారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ అనేది ఎప్పుడూ సఫలీకృతం అవుతుందని తెలిపారు. ఐటీ ద్వారా ఇప్పుడు సంపద సృష్టి జరుగుతోందని చంద్రబాబు చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, సేవల రంగం పెరగటం ద్వారా దేశానికి ప్రయోజనం కలుగుతోందన్నారు. రాజధాని అమరావతిలో 8 టవర్లను నిర్మించి క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిస్తామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్?ను దిగుమతి కాదు ఇక్కడే తయారు చేసుకోవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశీయంగా క్వాంటం కంప్యూటర్?ను రెండేళ్ల కాలవ్యవధిలో తయారు చేసుకోవాలని భావిస్తున్నట్లు




స్పష్టం చేశారు. అవసరమైన క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి ఇక భవిష్యత్ నగరం-అత్యుత్తమ లివబుల్ సిటీగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక అమరావతి అన్ స్టాపబుల్-అమెరికన్ సిలికాన్ వ్యాలీతో పోలిస్తే క్వాంటం వ్యాలీకి చాలా వేగం ఎక్కువని ఉద్ఘాటించారు. టెక్నాలజీని, భాగస్వామ్యాలను అందించాలని నేషనల్ క్వాంటం మిషన్ ను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్డీఓ, బార్క్ సంస్థల ప్రతినిధులు, క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ కంపెనీలు, క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

**5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీ**

త్వరలో సిద్ధం కానున్న అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీ, ఇతర హార్డ్ వేర్, అల్గారిథమ్స్ సహా వివిధ అంశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్?లో చర్చించారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటం హబ్స్?లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని రౌండ్ టేబుల్?లో నిర్ణయించింది. అమరావతి క్వాంటం వ్యాలీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు హార్డ్?వేర్? ఎకోసిస్టం ఏర్పాటుకు కార్యాచరణ ఏర్పాటు చేసింది. బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్ ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన చేపట్టాలని నిర్ణయించింది.

**దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ**

మేడ్ ఇన్ అమరావతి విధానంతో క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయాలని ఆలోచిస్తున్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఇప్పటికే క్వాంటం టెక్నాలజీ ప్రయాణాన్ని ప్రారంభించిందని స్పష్టం చేశారు. మేధా టవర్స్?లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు అధికారులు వివరించారు.

## అమరావతిపై కేంద్రం చట్టం

-మొదటిపేజీ తరువాయి

అమరావతికి రైతులు ఇచ్చిన భూములతోనే రాజధానిని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలానే రాష్ట్రంలో పొలిటికల్ ఎంపవర్?మెంట్ తీసుకొస్తామని, సమర్థవంతమైన నాయకత్వాన్ని రాష్ట్రానికి అందిస్తామని స్పష్టం చేశారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని వెల్లడించారు. రేపటి నుంచి మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలున్న చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

**త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ పనులు:**

80 వేల మంది ప్రజలు టిడ్కో ఇళ్ల కోసం అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించారని కానీ గత ప్రభుత్వం నిర్మించకుండా విస్మరించిందని సీఎం మండిపడ్డారు. కానీ వారికి అడ్వాన్స్ సొమ్ము రూ.174 కోట్లు తిరిగి చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో ప్రజాప్రతినిధులు మెలగాలని, వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్?ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. నక్కపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్?ప్లాంట్ ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు అవుతోందని వివరించారు. ఇప్పటికే క్లస్టర్ స్థాయి వరకూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని త్వరలో జోనల్ స్థాయిలోనూ నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారని కానీ నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందించి మిగులు నీళ్లను సీమకు అందిస్తున్నామని సీఎం గుర్తు చేసారు. దేశంలోకెల్లా రాయలసీమ నుంచే ఎక్కువ హార్టికల్చర్ ఉత్పత్తులు పండుతున్నాయని పూర్వోదయ పథకం ద్వారా సీమ దశ మారుతుందని వెల్లడించారు. అలానే తుంగభద్ర గేట్ల మరమ్మతులు చేస్తున్నామని, శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు చేపట్టామని తెలిపారు. సీమను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తీసుకొచ్చామని సీఎం వెల్లడించారు. ఇంకా త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైఎస్సార్సీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని సూచించారు. రాయలసీమకు మన ప్రభుత్వం చేస్తోన్న మంచి కార్యక్రమాలతో వైఎస్సార్సీపీ ఆటలు సాగవనే తప్పుడు ప్రచారం చేస్తూ నీతి మాలిన చర్యలకు పాల్పతున్నారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

## మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామసభలు, క్యాంపులు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్థవంతంగా అమలు అవుతోన్న ఈ ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు. వైద్య పరీక్షల ఫలితాలను వాట్సప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలని చెప్పారు. అయితే ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూన్సిట్ అవసరం కానున్నాయని రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా అందుకు సీఎం అంగీకారం తెలిపారు.
రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు సీఎంకి వివరించారు. వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్?డేట్? అయ్యేలా చూడాలని సీఎం అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు.

**వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదు**

మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ, సంజీవని ఈ 5 పిల్లర్లతో త్వరలో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురావాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. త్వరలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుపైనా సమీక్షించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగస్వామి అయ్యేందుకు పలు బీమా సంస్థలు ముందుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టదలచిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై చర్చించారు.
వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదని, రేషనలైజేషన్ ద్వారా ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఫార్మసీ నెట్వర్క్, ల్యాబొరేటరీ ఇంటిగ్రేషన్ జరగాలని అనారోగ్య సమస్యలు, అత్యవసర వైద్య పరిస్థితులు, వైద్య బృందం సూచనల మేరకు మాత్రమే గర్భిణులకు ఇకపై సిజేరియన్లు చేయాలని మిగిలిన సమయంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. 20 శాతానికి మించి సిజేరియన్లు జరిగితే ఆడిటింగ్ చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లు

ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం దిశగా కీలక అడుగు పడింది. రేపు (బుధవారం) పార్లమెంట్ ముందుకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు రానునుంది. దీని ద్వారా ఏపీకి అమరావతి ఏకైక రాజధానిగా గుర్తింపు లభించనుంది. ఇందుకు అనుగుణంగా బుధవారం లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2026 బిల్లును కేంద్ర హోంశాఖ ప్రవేశ పెట్టనుంది. దీనిపై ఈ నెల 28న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.
రాష్ట్ర ప్రభుత్వ తీర్మానానికి అనుగుణంగా బిల్లును పార్లమెంట్?లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం ముందడుగు వేసింది. లోక్?సభ బిజినెస్ జాబితాలో ఈ మేర చట్టసవరణ బిల్లు డ్రాఫ్ట్ అప్లోడ్ చేశారు. లోక్?సభ ఆమోదం తర్వాత రాజ్యసభ ముందుకు ఈ బిల్లు వెళ్లనుంది. ఉభయ సభల ఆమోదం తర్వాత రాజపత్రం (గెజిట్) విడుదల కానుంది. దీంతో అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అధికారికంగా గుర్తింపు దక్కుతుంది.

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వివరణ**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టసవరణ బిల్లు లక్ష్యాలు, కారణాలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2014లో సెక్షన్ 5 ప్రకారం, నిర్ణీత తేదీ నుంచి 10 ఏళ్లపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్? సంయుక్త రాజధానిగా ఉంటుందని తెలిపారు. ఆ కాలం పూర్తయ్యాక హైదరాబాద్ తెలంగాణ రాజధానిగా కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఏర్పాటవ్వాలని తెలిపారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర పరిశీలన, సంప్రదింపులు, ప్రణాళికల అనంతరం "అమరావతి" ని కొత్త రాజధానిగా గుర్తించి ప్రకటించిందన్నారు.
అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఏర్పాటు చేసే లక్ష్యంతో అక్కడ మౌలిక వసతుల అభివృద్ధితోపాటు పలు పరిపాలనా శాసన చర్యలు



చేపట్టబడ్డాయన్నారు. 2026 మార్చి 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఈ మేర తీర్మానం ఆమోదించిందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్-5ను సవరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త రాజధానిగా "అమరావతి" పేరును చేర్చాలని భారత ప్రభుత్వాన్ని కోరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానానికి అమలు చేస్తూ రాష్ట్ర రాజధాని విషయంలో చట్టబద్ధమైన స్పష్టత ఇవ్వడానికి ఆ చట్టంలోని సెక్షన్ 5లోని ఉపవిభాగం (2)ను సవరించి, "అమరావతి" పేరును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త రాజధానిగా చేర్చాలని ప్రతిపాదించబడిందని వివరించారు. ఈ మార్పు 2024 జూన్ 2 నుంచి అమల్లోకి వచ్చినట్లుగా పరిగణించబడుతుందని అమిత్‌షా వెల్లడించారు.

**అమరావతి రాజధాని పరిణామాలు**

2014 జూన్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ద్వారా రాష్ట్ర విభజన జరిగింది. కానీ హైదరాబాద్ 10 ఏళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పట్లో నిర్ణయించారు. 2014 సెప్టెంబర్?లో ఏపీ నూతన రాజధానిగా అమరావతి అని అప్పటి సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ క్రమంలో 2015 అక్టోబర్ 22న ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2016-2019 మధ్య వెలగపూడిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాలు పూర్తి చేసి పరిపాలన ప్రారంభించారు. రాజధాని కోసం సింగపూర్ సంస్థల భాగస్వామ్యంతో మాస్టర్ ప్లాన్ రూపొందించి మౌలిక సదుపాయాల పనులు చేపట్టారు. జూన్? 2016న హైదరాబాద్?లోని సచివాలయం నుంచి పరిపాలనను ఏపీకి తరలించే ప్రక్రియ ఊపందుకుంది. అలాగే అప్పుడే ఉద్యోగుల తరలింపు ప్రారంభమైంది. అక్టోబర్ 2016న వెలగపూడిలో రికార్డు స్థాయిలో కేవలం కొన్ని నెలల్లోనే నిర్మించిన తాత్కాలిక సచివాలయ భవనాలు ప్రారంభమయ్యాయి. అక్కడి నుంచే పూర్తిస్థాయి పరిపాలన మొదలైంది. 2017 ఫిబ్రవరిలో అమరావతిలో తాత్కాలిక అసెంబ్లీ భవనం ప్రారంభమవగా శాసనసభ సమావేశాలు మొదటిసారిగా అక్కడ నిర్వహించారు. 2018లో శాశ్వత ప్రభుత్వ భవనాల డిజైన్లను ప్రభుత్వం ఖరారు చేయగా సచివాలయం కోసం 2 ఐకానిక్ టవర్ల నిర్మాణానికి పునాదులు పడ్డాయి. 2019 ఫిబ్రవరిలో తాత్కాలిక హైకోర్టు భవనం ప్రారంభించగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీనిని ప్రారంభించారు.

**భూ సమీకరణ ప్రక్రియ:**

2014 డిసెంబర్ 8న భూసమీకరణ కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (జ=ణూ) చట్టం ప్రకారం చేపట్టారు. 2014 డిసెంబర్ 30న ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ూ్రాజ=ణూ) చట్టం అమలులోకి వచ్చింది. ముందుగా తుళ్లూరు, తాడికొండ, మంగళగిరి మండలాల్లోని 29 గ్రామాల్లో భూసమీకరణ కోసం తొలి స్పందన ప్రారంభమైంది. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి పత్రాలు (9.27 ఫారాలు) ఇవ్వడం మొదలుపెట్టారు. 2015 ఫిబ్రవరి 28న ప్రభుత్వం విధించిన గడువు ముగిసే నాటికి 33,927 ఎకరాల భూమిని 28 వేల మంది రైతులు ప్రభుత్వానికి అప్పగించారు.

**వైఎస్సార్సీపీ ప్రభుత్వం 3 రాజధానుల ప్రతిపాదన**

2019లో ప్రభుత్వం మారడంతో వైఎస్ జగన్ సీఎం అయ్యారు. ఈ క్రమంలో 2019 డిసెంబర్ 17న అప్పుడు సీఎంగా ఉన్న జగన్ అసెంబ్లీలో '3 రాజధానుల' (అమరావతి, విశాఖపట్నం, కర్నూలు) ప్రతిపాదనను ప్రకటించారు. 2020 జూలైలో వికేంద్రీకరణ చట్టం, సీఆర్డీఏ రద్దు చట్టంపై గవర్నర్ సంతకం చేశారు. అనంతరం అమరావతి పనులు నిలిపివేశారు.

**అమరావతి పరిరక్షణ ఉద్యమం**

వైఎస్సార్సీపీ ప్రభుత్వం 'మూడు రాజధానుల' ప్రతిపాదనను తెచ్చిన వెంటనే అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉద్యమం ప్రారంభమైంది. 29 గ్రామాల రైతులు, మహిళలు, కూలీలు ఏకధాటిగా 1,631 రోజుల పాటు శిబిరాల్లో నిరసన దీక్షలు చేశారు. అలానే 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' పేరుతో 2021లో అమరావతి నుంచి తిరుపతి వరకు వేలమంది రైతులు పాదయాత్ర నిర్వహించారు. 2022లో మహా పాదయాత్ర 2.0 పేరుతో అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి యాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల నుంచి ఉద్యమకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**రాజధానిగా గుర్తిస్తూ పనులు పునఃప్రారంభం**

2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంతో అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పనులు పునఃప్రారంభమయ్యాయి. అలానే విభజన చట్టాన్ని సవరించి అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ తీర్మానం చేసి లోకసభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్, కేంద్ర హోం మంత్రికి పంపింది.

# కార్మికులను కట్టు బానిసలుగా ఏప్రిల్ 1 తేదీ నుండి చేయడానికి బ్లాక్ డే గా పాటించండి

**: కార్మిక సంఘాలు**

**ఐఎఫ్టియు కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం**

**గుంతకల్లు ప్రతినిధి మార్చి 31 (ప్రజా జ్యోతి):**అనంతపురం నగరంలో మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్లను అమ లు పరచడాన్ని వ్యతిరేకిస్తూ బ్లాక్ డేగా ఏప్రిల్ ఒకటిని పాటించాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమే రకు సమావేశం కావడం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షులు గా ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావిద్ వహించినారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, ఐసా విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వేమన్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వి నాయుడు, ఎఐటియుసి నగర అధ్యక్షులు చిరంజీవి, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియ న్ జిల్లా ఉపాధ్యక్షులు రాజా రత్నం, అరుణోదయ జిల్లా నాయకులు చంద్రప్ప, భీమేష్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం29 కార్మిక చట్టా లను నిర్వీరం చేసి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారు లకు బహుళ జాతి కంపెనీ లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావ డంతో కార్మికులు నేటి నుండి యాజమాన్యానికి కట్టు బాని సలుగా ఉండే పరిస్థితి ఉన్నది. కార్మికులు సమ్మె చేయాలంటే 40 రోజులు ముందు నోటీసిస్తూ అది కూడా యాజమాన్యం అంగీక రిస్తేనే చెయ్యాలి లేకపోతే చేయకూడదు, యూనియన్ పెట్టుకోవాలంటే మెజార్టీ సభ్యులు ఉంటేనే యూనియ న్ ఏర్పాటు చేసుకోవాలి, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, సౌకర్యాలు పొందాలంటే యాజమాన్యాల దయ దక్షిణ మీద ఆధారపడడం, వారానికి 48 గంటలు పని దినాలు అని చెబుతూనే 12 గంటలసేపు పనిచేయించుకోవ చ్చానని తెలపడం,లేబర్ అధికారు లందరూ చట్టపరమైన అధి కారాన్ని కోల్పోవడం దుర్మార్గ మైన లేబర్ కోడ్లను తీసుకుని వస్తున్నారని వీటిని కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అయినా మోడీ ప్రభుత్వం తన నియం



తృత్వ ధోరణితో అమలులో నికి తీసుకొని వస్తున్నాడు ముతో వీటిని కార్మికులు అందరూ వ్యతిరేకిస్తూ టవర్ క్లాక్ దగ్గర ఉదయం 10 గంట లకు రేపు జరగబోయే బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, మాబు,ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, రామంజి, ఐసా విద్యార్థి సంఘం భీమేష్, పరశురాము డు తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంస కారుడు జగన్ దెబ్బకు 5 ఏళ్లు బలైన పేదోడి ఇల్లు




**బనగానపల్లె ప్రతినిధి. ప్రజా జ్యోతి మార్చి = 31** ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని అనేది టిడిపి మూల సిద్ధాంతం 2014 లో టిడిపి అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని సదుపాయాలతో డిక్కో ఇళ్లను నాడు చంద్రబాబు నాయుడు గారు నిర్మించారు... మౌలిక సదుపాయాలు కల్పించి, లబ్ధి దారులకు ఇల్లు ఇవ్వాల్సిన సమయంలో ప్రభుత్వం మారింది.. రాష్ట్రానికి దరిద్రం చుట్టుకుంది.. చంద్రబాబు గారి మీద కక్షతో పేదలకు ఇవ్వాల్సిన ఇళ్లను ఇవ్వకుండా జగన్ రెడ్డి పాడు చేశాడు.. కళ్ళముందే పేదల ఇళ్లను నాశనం చేశాడు. ప్రజలు మొన్న ఎన్నికల్లో చెప్పారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌలిక సదుపాయాలను చేకూర్చింది..ఈ 21 నెలల్లో 5.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించింది. సొంతింటి కలను నిజం చేసింది కుటమి ప్రభ్యుత్వం

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్లా



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన ముమ్మిడివరం అభివృద్ధి దిశగా మరొక ముందడుగు వేస్తుందని చెయ్యేరు గ్రామంలో రూ.2.07 కోట్ల పనుల ప్రారంభం ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనికోన మండలం మండలం చెయ్యేరు గ్రామంలో ఈరోజు గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు వివిధ అభివృద్ధి పనులకు ఘనంగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.2 కోట్ల 7 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తయిన మొత్తం 13 సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముమ్మిడివరం నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రోడ్ల వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముమ్మిడివరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లిఏప్రిల్ 10న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర జరిగే రైతుల పోరాటానికి మద్దతు పలకండి




**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 31** రైతుల ఉద్యమానికి మద్దతుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య రాక రైతులను కాలుష్యం వల్ల నష్టపరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తూన్న రామోకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజ మాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతాం.సిపిఐ

## నేటినుంచి తొలిదశ జనగణన ప్రారంభం

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 31** గృహంలో నివసించే సభ్యుల సంఖ్య వారి పేర్లు, లింగం, కుటుంబ యజమాని వివరాలు.కుటుంబ యజమానిది షెడ్యూల్డ్ కులమా, షెడ్యూల్డ్ తెగా లేదా ఇతర తరగతులకు చెందిన వ్యక్తా అన్న సమాచారాన్నీ సేకరిస్తారు.ఇంటిలో గదుల సంఖ్య, వివాహిత జంటల సంఖ్య.ఇంటిలో సదుపాయాలు, ఆస్తుల, ఆదాయ వనరుల వివరాలు. రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్టాప్/కంప్యూటర్/స్మార్ట్ఫోన్, సైకిల్/స్కూటర్/మోటార్ సైకిల్/మోపెడ్/కారు/జీపు/వ్యాను.. తదిత ర వస్తువులు.జనగణన ప్రక్రియకు సంబంధించి సంప్రదించ డానికి ఇంటి యజమాని ఫోన్ నంబరు తీసుకుంటారు.

## అటెండర్ బషీర్ ను ఘనంగా సన్మానించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి..







**కంబదూరు మార్చి 31: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల తహసిల్దార్ కార్యాలయం నందు అటెండర్ గా పనిచేసిన బషీర్, మంగళవారం తన విధుల నుండి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నందు అటెండర్ ఎస్ బషీర్, ను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి, టిడిపి నాయకులు దండ వెంకటేశులు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, మాజీ ఉప సర్పంచ్ షఫీ, యంగ్ ఇండియా భాష, గంగిరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, బ్రెడ్ సికిందర్, డీలర్ శీన, రాళ్లపల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీవాడ సర్పంచ్ చోళంగి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరరావు దంపతులకు సన్మాన కార్యక్రమం

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ కాట్రేనికోన మండలం కాట్రేనికోన సర్పంచ్ ల పదవీ కాలం వచ్చే నెల ఏప్రిల్ రెండవ తేదీతో ముగియనున్న తరుణంలో కాట్రేనికోన మండలం లక్ష్మివాడ సర్పంచ్ చోళంగి శ్రీలక్ష్మి వెంకటేశ్వరావుని మరియు ఉప సర్పంచ్ పరమట తరుణ్ కుమార్ మరియు వార్డ్ మెంబర్లను లక్ష్మీవాడ గ్రామ ప్రజలు మరియు వివిధ పార్టీల నాయకులు సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చోళంగి లక్ష్మి వెంకటరెశ్వరావు మాట్లాడుతూ గత అయదేళ్లుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించిన అధికారులకు మరియు గ్రామ ప్రజలకు సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ



ప్రజలు గ్రామ పెద్దలు కుంచె రాజు,విత్తనాల రాజేశ్వరావు, గుత్తల సత్యనారాయణ, బడుగు శ్రీనివాస్ రావు, తరపట్ల వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

# పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి!

**లేదంటే ఐ.టి.డి.ఏ,ముట్టడి తప్పదు!..**

**సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు!..**

**వి.ఆర్.పురం,మార్చి(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం నిర్వాసితులకు సరైన న్యాయం చేయకుంటే,ఐ.టి.డి.ఏ,ముట్టడి చేస్తామని,సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీసభ్యులు సున్నం రాజులు,హెచ్చరించారు. మంగళవారం,బొప్పెన భీమయ్య భవన్ లో!ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్, అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సున్నం రాజులు మాట్లాడుతూ పోలవరంప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులపట్ల ప్రభుత్వంనిర్లక్ష్య ధోరణివీడాలని రీవాల్యుయేషన్ చేసుకున్నవారికి పెరిగిన పరిహారాన్ని జమచేయట్లేదని పాతఅమౌంట్ తోపాటు పెరిగిన అమౌంట్, నికలిపిచెల్లించాలని,డిమాండ్ చేశారు.?పెరిగిన ధరలప్రకారం పరిహారంచెల్లించాలన్నారు.పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై విరుచుకుపడ్డారు. వి.ఆర్.పురం,చింతరేగుపల్లి, పంచాయితీల ప్రజలుఇళ్ల నిర్మాణ విలువ,పడుతున్నతరుణంలో, గతంలో రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తుచేసుకున్నవారికి పాత పరిహారంతో పాటు, ప్రస్తుతం పెరిగిన అంచనాల ప్రకారం పెరిగిన మొత్తాన్నికలిపి అమౌంట్ నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని తెలిపారు. తక్షణమే నిర్వాసితుడిఖాతాలో జమ చేయాలనిడిమాండ్ చేశారు.



క్షేత్రస్థాయిలో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నా,పరిహారం చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.?నిర్వాసితుల హక్కులవిషయంలో రాజీపడే ప్రసక్తేలేదని ఈసందర్భంగా కమిటీ స్పష్టంచేసింది.ఒకవేళ ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి తక్షణమే పెరిగిన పరిహారం అందించకపోతే,నిర్వాసితులందనీ ఏకంచేసి ఐ.టి.డి.ఏ,కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిర్వాసితుడు తనసర్వస్వాన్ని ప్రాజెక్టుకోసం త్యాగంచేస్తున్నాడు. వారికిచట్టబద్ధంగా అందాల్సిన ప్రతిరూపాయిని సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిబాబు,కారం సుందరయ్య, వడ్లది రమేష్,పులి బుజ్జి మండల నాయకులు పూనం ప్రదీప్ కుమార్,కొండారెడ్డి, కారం సత్తిబాబు,సున్నం రంగమ్మ,గొర్రె రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ జీవితం వేరు, వ్యక్తిగత జీవితం వేరు...



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 31** కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీమతి సోనియమ్మ గారి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని వెళ్లి వారిని పరామర్శించిన మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ.ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన మన నరేంద్ర మోడీ గారి ఆలోచన విధానం వ్యక్తులు మెచ్చే విధంగా ఉంటుంది.వ్యక్తిత్వం కాపాడే విధంగా ఉంటుంది.ఏది ఏమయినప్పటికిని వారి ఔన్నత్యనికి,వారి సేవా భావానికి,వారి రాజనీతికి హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధిపై, అనేక రకాల సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఒక బాధ్యత గల వ్యక్తిగా పార్టీలను పక్కనపెట్టి మోడీ గారు సోనీయమ్మ గారిని వెళ్లి కలవడం అనేది పరామర్శించడం అనేది ఎంతో గొప్ప విషయం.

# దళిత హక్కుల సమానత్వం కోసం మాట్లాడిన మందా కృష్ణ అన్నకు అభినందన కొప్పాల రఘు

### హిందూ గుడిలలో బ్రాహ్మణ పూజారుల వ్యవస్థ రద్దు కావాలి

### అన్ని కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశానికి పిలుపు

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 31** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దళిత వర్గాల ప్రజల్లో అనేక మార్పులకు దారి తీస్తుందన్న నేపథ్యంలో పద్మశ్రీ మంద కృష్ణ అన్న పత్రికా, మీడియా సమావేశంలో దళిత వర్గాల అభ్యున్నత హక్కుల సమానత్వం కోసం వారు మాట్లాడిన తీరు స్వాగతిస్తూ అభినందన తెలిపిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు. హిందూ దేవాలయాల్లో వెళ్లే భక్తులు అన్ని కులాలలో ఉన్నపుడు ఆ గర్భ గుడిలో పూజారులుగా బ్రాహ్మలే ఎందుకు ఉండాలి అనే ప్రశ్నపై 2022లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ 2వ త్రైమాసిక మీటింగ్ నందు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన లేవనెత్తిన విషయాలు హిందూ దేవాలయాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు పూజారులకు అవకాశం కల్పించాలని, రెండో అంశంపై దేవాలయాల్లో ప్రస్తుతం ఉన్న బ్రాహ్మణ పూజలు గోత్రాలు అడిగి తెలుసుకోని దాన్నిబట్టి వివక్షత చూపుతున్న తీరును రద్దు పరచాలని ఈ రెండు ప్రధాన డిమాండ్లు కోరడమైనదని తెలియజేశారు. ఇదే విషయాన్ని ఈనాటి పద్మశ్రీ మంద కృష్ణ అన్న గారు మీడియా ముఖ్యంగా చేసిన డిమాండ్లను కూడా దళిత, గిరిజన, బీసీ వర్గాలు స్వాగతించే విషయమని తెలిపారు. ఈ నేపథ్యంలో దళితులు క్రిస్టియన్ మతం పుచ్చుకున్నా కూడా గ్రామాలలో కుల వివక్ష ఉంటున్నపుడు.. దళితులకు ఉండే హక్కులు చెల్లవు అంటూ ఈ మధ్య గౌరవ సుప్రీం కోర్ట్ వెల్లడించిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ రోజు హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన పత్రిక, మీడియా సమావేశంలో పద్మశ్రీ మంద కృష్ణ అన్న గారి మాటలు కోట్లాది




ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల తెలుగు ప్రజల్లో ఆలోచింప చేయడం జరిగింది. హిందూ దేవాలయాల్లో ఏళ్ల తరబడి ఒకే ఒక్క బ్రాహ్మణ వర్గాల పూజారులు వ్యవస్థ అనేది నిషేదిస్తే అఖండ భారత దేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలన జరుగుతుందని దేశం కూడా బాగుపడుతుందన వారి మాటలకు ప్రజా సంఘాల నుంచి మద్దతు తెలపడం జరిగింది. ఈ అంశాలపై జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేసి వారి యొక్క అభిప్రాయాల మేరకు ఉద్యమాలకు బ్రాహ్మణ పూజార్ల వ్యవస్థ రద్దుకు పిలుపునిస్తామని కొప్పాల రఘు తెలిపారు.

## శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు విరాళలు అందించిన దాతలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి మండలం నందు స్వయంభుగా వెలిసిన శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం క్రీస్తుశకం 500 సంవత్సరాల కు పూర్వం వెలిసిన ఈ అతి పురాతన దేవాలయముల రాజగోపురం గాలిగోపురం శిథిలా వ్యవస్థలో ఉన్నది అందువలన ఈ పాత దేవాలయంలో ఉన్న ఆలయ రాజగోపురం పూర్తిగా తొలగించి నూతనముగా నిర్మించ దలచినాము కావున ఈ దేవాలయము నిర్మాణముకు మీరు విరాళాలు ఇచ్చి శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కృపకు పాత్రుల పాత్రులగుధరణిని కోరుచున్నాము ఈ పవిత్రమైన దైవ కార్యక్రమమును మీరు సద్వినియోగం.మనవి ఈరోజు సోమవారం విరాళం ఇచ్చిన దాత 25180 రూపాయలు చీ దామోదర కృష్ణ. ధర్మపత్ని అ సుజాతలిఅమ్మ ఇందిరావతమ్మలికుమారులు. అ.గిరిధర్.అ సాయి తేజ.. వీరు శ్రీ భోగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం కు విరాళాలు ఇచ్చిన దాతలు ఇంకా ఎంతోమంది ఇలాగే దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి ఈ కమిటీ నెంబర్లులిశ్రీరాములులివడ్డే రాము పాల్గొనడం జరిగినదిలివంక రాజు కాలువ నరేష్లివడ్డే రాజులిప్రజా జ్యోతి జిల్లా బ్యూరో విలేకర్ సుబ్బులిఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# పి ఫోర్ బంగారు కుటుంబశీ మార్గదర్శి లో కలెక్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా జమాల్ ఖాన్ కు ప్రశంస పత్రం సన్మానం

**చింతూరు మార్చి 31.ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఫోర్ బంగారు కుటుంబం మార్గదర్శి కార్యక్రమాన్ని చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షులు జెకెసి చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ కనబరిచిన విశిష్ట సేవలకు గుర్తింపుగా పోలవరం జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రం లో ఏర్పాటుచేసిన సన్మాన సభలో జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్, రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి, జెసి బచ్చు స్వరం రాజ్ శాలువాను కప్పి జ్ఞాపికను అందజేశారు. చింతూరు మన్య ప్రాంతంలో ఆదివాసి గిరిజన గ్రామాల్లోని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ గ్రామాలకు రహదారులను, త్రాగునీటి బోరులను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు. విద్యలో ప్రతిభ కనబరిచిన వారికి క్రీడల్లో రాణిస్తున్న గిరిజన యువతి యువకులకు అలాగే ప్రకృతి వైపరీత్యాలకు ఇల్లు కోల్పోయిన పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకుంటూ



ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో సేవలు అందించడంలో ముందంజలో ఉన్నారు. జమాల్ ఖాన్ సేవలను గుర్తించి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పి ఫోర్ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా స్వీకరించి మండలంలోని పలు గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ ఆదరిస్తున్నందుకు గాను



ప్రభుత్వం తరఫున పిఫోర్ కార్యక్రమంలో భాగంగా జమాల్ ఖాన్ కు సన్మాన సత్కారం ప్రతిభ పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి, ఎస్టి కమిషన్ చైర్మన్ చల్ల బొజ్జి రెడ్డి, గొర్లె సునీత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





**రాయచోటి మార్చి 31 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు లోనే ఇందిరమ్మ కాలనీలో ఉన్న స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు, అన్నారు మంగళవారం కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2008 సంవత్సరంలో 600 ఇల్లు మంజూరు చేశారు కొంతమంది అక్రమంగా పొజిషన్ సర్టిఫికెట్లు ఉన్నాయని కబ్జా చేయడానికి ప్రయత్నించడం బాధాకరమన్నారుదప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కులు, కమ్యూనిటీ హాల్స్, రహదారులు వంటి సామూహిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలను స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించడం అనేది చట్ట విరుద్ధమే కాకుండా సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఇప్పటికే పలు సమస్యలను ఎదుర్కొంటుండగా, ఇలాంటి ఆక్రమణలు వారి జీవన ప్రమాణాలను మరింత దెబ్బతీస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆక్రమించిన స్థలాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యవర్గ సభ్యులు బత్తల వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య స్థానిక నాయకురాలు రమాదేవి, నీరజ, జయమ్మ, సుజాత, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

**మోడల్ స్కూల్ విద్యార్థుల విశేష ప్రతిభ.**

**9 మంది జేఈఈ, నీట్, ఈఎపి సెట్ ప్రభుత్వ కోచింగ్.**

**ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల..**



**రుద్రవరం మార్చి 31 ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జే.డి. తహెరా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక జేఈఈ, నీట్, ఈఎపి సెట్ కోచింగ్ కి రుద్రవరం మోడల్ స్కూల్‌కు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లుప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కోచింగ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు నిర్వహించబడనుంది. ఆన్లైన్ పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయగా మోడల్ పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఆయన అన్నారు. 100 మంది విద్యార్థులకు ఈ ప్రత్యేక శిక్షణ మన జిల్లాలోని డోన్ కేంద్రంలో నిర్వహించబడుతోంది. ఇందులో జేఈఈ కోచింగ్‌కు 50 మంది, నీట్ కోచింగ్‌కు 50 మంది విద్యార్థులకు శిక్షణ అందించబడుతుంది.ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, సమగ్ర స్టడీ మెటీరియల్, రోజువారీ పరీక్షలు, వారాంత పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నారు.అదేవిధంగా, ఈ కోచింగ్ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతూ, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన వసతి సౌకర్యం కల్పించబడుతుంది. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ ఈ కార్యక్రమం ద్వారా అందించబడుతోంది.విద్యార్థుల భవిష్యత్ విజయానికి ఇది బలమైన పునాది అవుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, జే.డి. తహెరా సుల్తానా ఏ.ఏం.ఓ లు అందరికీ ,జిల్లా అధికారులు, డిప్యూటీ అధికారీ, మండల విద్యా శాఖ అధికారులు,స్కూల్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు, లోకల్ లీడర్స్, సంబంధిత అధికారులకు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అందరూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ ఆన్లైన్ మొదలు పెట్టడం జరిగింది, కావున 10 వ తరగతి పరీక్షలు రాస్తూ ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఆన్లైన్ ద్వారా త్వరగా అప్లై చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బడి లో చేర్పించండి.ఇంత మంచి సదవకాశం వినియోగించుకో గలరు అని తెలియజేయడం జరిగింది.

# సభ్యత్వంలో రికార్డుల మోత జనసేన పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్

**శిరివెళ్ళ మార్చి 31 ప్రజా జ్యోతి న్యూస్** జనసేన పార్టీ సిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డుల మొత్త మోగించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మండల కన్వీనర్ గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నరేంద్ర యాదవ్ విశేష కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ సుప్రీం లీడర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొనిదేల పవన్ కళ్యాణ్ గారిపై ఉన్నటువంటి అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ ప్రజల్లో పార్టీని విస్తృత పరిచేందుకు నరేంద్ర యాదవ్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేసి రికార్డుల మోత మోగించారు. నంద్యాల జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మరియు కొణిదెల నాగేంద్ర బాబు గారు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఇరిగెల బ్రదర్స్ నుండి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు.గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ విజయం సాధించిన జనసేన పార్టీ.. అధికారంలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని జర్నలిస్టులతో తెలియజేయడం జరిగింది.




## పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉర్లాన దాలయ్య.



**తేది. 31/03/2026.** పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవసారి ఉర్లాన దాలయ్య ని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే జనరల్ సెక్రెటరీగా మరోసారి మద్దిలి రమణ ఉపాధ్యక్షులుగా గొంటి రామ్మోహన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా జాయింట్ సెక్రటరీ – గంగు కామేశ్వరరావు,స్పోర్ట్స్ సెక్రటరీ – లకలాపు యుగంధర్,ట్రెజరర్ – ముల్లు రామారావు,లైబ్రేరియన్ – ఏనుగుతల చంద్రభూషణ్,ఎగ్జిక్యూటివ్ బాడీ సలాన దండాసి,మెట్ట రామారావు,గేదెల సూర్యారావు, బుద్ధుల ఈశ్వర సత్యన్నారాయణ,రౌతు సూర్య ప్రకాశరావు,పడ్డ అప్పలనాయుడు, మెంబెర్స్ సంపతిరావు రవికుమార్, చెంచల రామకృష్ణ,బాడాన వెంకటప్పల నాయుడు,శిస్టు షణ్ముఖరావు,కుర్మాపు రామారావు,దుంపల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవర మహోత్సవంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం పులిగుట్టపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మల్లికార్జున మామ దేవదాస్ ఆహ్వానం మేరకు రకు పులిగుట్టపల్లి గ్రామం లో నిర్వహించు దేవర కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొని పులిగుట్టపల్లి దేవత పొందలమ్మ తల్లి దేవాలయం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకొని అనంతరం దేవదాస్ ఇంటి దేవర మహోత్సవ కార్యక్రమా నికి చేసిన నారాయణస్వామి గ్రామస్థులు మరియు కుటుంబసభ్యులు ఘన స్వాగతం పలికారు.అతిథి మర్యాదగా విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణంపల్లె లో ...లేగ దూడల ప్రదర్శన



**దువ్వూరు,మార్చి 31 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామ పంచాయతీ నందు పశుసంవర్ధక ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడల యొక్క పోషణ వాటి యొక్క యాజమాన్యం గురించి మరియు లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు డిఎల్డిఎ ఈఓ డాక్టర్ రాజా తిమ్మారెడ్డి అవగాహన కల్పించారు.అలాగే రైతులకు ఎంత మాత్రం అవగాహన ఉందో వాళ్లను అడిగి కనుక్కొని మంచి సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంచి మేలైనజాతి దూడలను ఎంపిక చేసి వాటికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ధనుంజయ రెడ్డి, దువ్వూరు డాక్టర్ ఫణిందర్ రెడ్డి,కానగూడూరు డాక్టర్ రవీంద్ర రెడ్డి అలాగే విఎల్వో భగీరథ, ఎల్ఎస్సి అశోక్, విఏ లక్ష్మీకాంత్, ఏహెచ్ఏ ఆరిఫ్,సుప్రజా,మహిత,గోపాల్ మిత్ర సురేంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమణయ్య యాదవ్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న, అరటి రైతుల పరిస్థితి దారుణంగా వుంది - ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి

**వాటర్ ప్లాంట్, ఆర్బికే, విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న – కడప ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి**



**దువ్వూరు,మార్చి 31 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం చల్లబసాయ పల్లె గ్రామంలో మాజీ మండల ఉపాధ్యక్షులు సంగన లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కాంట్రాక్టర్ సంఘన హరినాథ్ రెడ్డి , సర్పంచి సంఘన చంద్రకళ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, ఆర్బికే, విలేజ్ హెల్త్ క్లినిక్ మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంబొత్సవానికి ముఖ్య అతిధులుగా కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మరియు శిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి,వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి,మాజీ వ్యవసాయ శాఖ సలాదారుడు ఇరుగం రెడ్డి తిరుపాల్ రెడ్డి,మాజీ ఉద్యానవన శాఖ సలహాదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కడప ఎంపీ అవినాష్ రెడ్డి మొక్క జొన్న, అరటి రైతులతో భేటీ అయ్యారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు ఇరగంరెడ్డి స్వర్ణలత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపిరెడ్డి బాబు, మాజీ కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటీ వైస్ చైర్మన్ రెడ్డెం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, పంచాయతీ రాజ్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్నాథ్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, వివిధ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## బలవంతపు టార్గెట్లు రద్దు చేయాలి: రాష్ట్ర కార్యదర్శి వై. మర్రెడ్డి

## చింతూరు సబ్ డివిజనల్ తపాలా ఉద్యోగుల నూతన శాఖ ప్రారంభం

**ఎటపాక, మార్చి 31 (ప్రజాజ్యోతి):** గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి వై. మర్రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగులపై విధిస్తున్న బలవంతపు టార్గెట్లను వెంటనే రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం నెల్లిపాకలో నిర్వహించిన చింతూరు సబ్ డివిజనల్ తపాలా ఉద్యోగుల నూతన బ్రాంచ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ నాయకులు సిహెచ్. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, హక్కుల సాధనపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వై. మర్రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు రాజమండ్రి డివిజన్‌లో భాగంగా ఉన్న చింతూరు సబ్ డివిజనల్ ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేక బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వారి సేవలను గుర్తిస్తూ వెంటనే కొత్త వేతన సంఘాన్ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సివిల్ సర్వెంట్స్‌గా గుర్తించాలి: పి. భూలోకం గౌరవ అతిథిగా విచ్చేసిన రాజమండ్రి డివిజనల్ కార్యదర్శి పి. భూలోకం మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను కేవలం పార్ట్‌టైమ్ వర్కర్లుగా చూడకుండా, వారిని 'సివిల్ సర్వెంట్స్'గా గుర్తించి తగిన గౌరవం, సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో పెన్షనర్ల సంఘం నాయకులు టి. పుల్లేశ్వరరావు, బి. రామ గంగాధరం, సిహెచ్. శ్రీనివాసరావు, బి.వి.వి. రమణ, పోస్ట్‌మ్యాన్ ఎం.టి.ఎస్. ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీ హరినాథ్ తదితరులు పాల్గొని ఉద్యోగుల సంక్షేమంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం అనంతరం



చింతూరు సబ్ డివిజనల్ బ్రాంచ్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం. వీరబాబు, కార్యదర్శిగా సిహెచ్. రామ్మోహన్ రావు, కోశాధికారిగా షేక్ షబీరు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నెరనికి తండాలో వ్యక్తిపై గొడ్డలితో దాడి

**నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు**



**హోళగుంద,మార్చి 31, ప్రజా జ్యోతి న్యూస్ -** మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడనే అనుమానంతో ఒక వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన మంగళవారం హోళగుంద మండల పరిధిలోని నెరనికి తండాలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల తెలిపిన వివరాల మేరకు నెరనికితండాకు చెందిన రాము నాయక్ అనే వ్యక్తి, ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని భావించిన అదే గ్రామానికి చెందిన రాఘవేంద్ర నాయక్, ఆగ్రహంతో రాము నాయక్ పై గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రాము నాయక్‌ను స్థానికులు తక్షణమే ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు రాము నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రాఘవేంద్ర నాయక్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.

## లైదాం లో ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

**- ప్రారంభించిన ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి కూన రవికుమార్**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లైదాం గ్రామంలో పొందూరు వ్యవసాయ కమిటీ సహకారంతో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిభిరంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచిత.మందుల పంపిణీ కాల్షియం మినరల్ మిక్సర్ సప్లిమెంట్స్ ,50 శాతం సబ్సిడీ పై పశువుల దానా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పొందూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీ రఘునాథ్ పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు వల్ల పశు పాలకులకు తమ పశువులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణ రైతుల ఆర్థిక స్థితిని బలపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. రైతులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో వైద్యులు పశువులకు పరీక్షలు నిర్వహించి ,అవసరమైన మందులు ,టీకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,సర్పంచ్ గొర్లె అనంత రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,ఏ.ఏం.సి సెక్రటరీ పి శ్రీనివాస రావు డాక్టర్ హేమంత్ ,డాక్టర్ హేమలత , ఏ. హెచ్ అసిస్టెంట్ నర్సింగ రావు ,1962 సంచార వాహన సిబ్బంది ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో ఉత్తమ సేవలతో ప్రశంసలు అందుకున్న మార్గదర్శి ఏచ్చు రవి



**కూనవరం మార్చి 31( ప్రజా జ్యోతి )** పోలవరం జిల్లా కూనవరం మండలంలో పి4-మార్గదర్శిగా ఎంతో మంచి సేవలు అందించి, నిరంతరంగా ఉత్తమ పనితీరు కనబరిచి ప్రశంసలకు ఎంపికైన మార్గదర్శి "ఏచ్చు రవి తీ/శీ కూనవరం" గారికి అభినందనలు. మార్గదర్శుల సేవలను గౌరవనీయ కలెక్టర్ గారు కూడా ప్రశంసించారు.ఈ సందర్భంగా, కూనవరం మండల పరిషత్ వారు పి4 జీరో పావర్టీ కార్యక్రమం భాగంగా అద్భుతంగా పనిచేసి, కునవరం మండలంలోని నాలుగు కుటుంబాలను దత్తత తీసుకొని మండలానికి గర్వకారణంగా నిలిచిన మార్గదర్శిని సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో),డిప్యూటీ ఎంపీడీవో, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని మార్గదర్శి వారిని సన్మానించారు.

## నేడు కంచికామాక్షి ఏకాంబరేశ్వర కళ్యాణ మహోత్సవం

**- భక్తులు కల్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి**

**- కంచికామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ**

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల ఆలయంలో ఏకాంబరేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని నేడు బుధవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు,అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ తెలిపారు. సింహాద్రి ధనుంజయ రావు , లీలా దంపతుల సౌజన్యంతో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. పురోహితుల వేద మంత్రూర్చనల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## మండల వ్యవసాయ విస్తరణా అధికారిగా ఎం వెంకటేష్

**- హర్షం వ్యక్తం చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారులు ,సిబ్బంది**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం సంతవురిటి క్లస్టర్ కు వ్యవసాయ విస్తరణా అధికారిగా ఎం వెంకటేష్ ను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి కె త్రినాథ స్వామి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన పొందూరు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయ సహాయకులుగా చేసి మల్కాం గ్రామానికి బదిలీ అయి వ్యవసాయ సహాయకులు గ్రేడ్ 2 గా ఆరేళ్ల పాటు విధులు నిర్వహించారు .ఈయన పదోన్నతి పట్ల పొందూరు,జి సిగడాం మండల వ్యవసాయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రారంభమైన శ్రీ కలబురగి శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం



**హోళగుంద, మార్చ్ 31,ప్రజా జ్యోతి న్యూస్:-** మండల కేంద్రంలో కొండ గుహలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 20న బసవ జయంతిని పురస్కరించుకుని మంగళవారం శ్రీ కలబురగి శరణు బసవేశ్వర స్వామి పురాణ ప్రవచన కార్యక్రమం వంశపారంపర్య ఆలయ ధర్మ రాజపంపన్న గౌడ,శివశంకర్ గౌడ ఆధ్వర్యంలో ప్రారంభమైంది.ముందుగ జంగమర వసలి శ్రీ శ్రీఅజాత శంభు లింగ శివాచార్యులు స్వాములు జ్యోతి ప్రజ్వలన చేసి పురాణ ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 6:30 గంటలకు పురాణం ప్రవచన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. పురాణ ప్రవచన కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విశ్వనాథ స్వామి, పురాణ గవాయిలు నాగేష్ తబలవాది పురాణ ప్రవచన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లంపకలోవ హై స్కూల్లో అవగాహన సదస్సు-ఎస్సై లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా మార్చి 31( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం లంపకలోవ హై స్కూల్లో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు,డ్రగ్స్ వినియోగం, మహిళల భద్రత,అసాంఘిక కార్యకలాపాలు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని,అనుమానాస్పద వ్యక్తులతో సంప్రదింపులు చేయకుండా ఉండాలని సూచించారు.ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు.అలాగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పరీక్షల సమయంలో భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల వినియోగం,బయటి వ్యక్తుల ప్రవేశంపై నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఎస్సై లక్ష్మీకాంతం తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధకు ఆఖరి సంస్కారం... మానవత్వానికి నిదర్శనంగా అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ మార్చి 31:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:సమాజంలో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపిస్తూ అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక అనాధ వ్యక్తికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు మస్తాన్వలి (50) అనే ఈ వ్యక్తి ఎడమ కాలు తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా రోడ్లపై అడిగి జీవనం సాగించేవాడు ఇటీవల అతను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి వన్ టౌన్ సి ఐ సార్ మరియు హిందూపురం జామ్యా మజీద్ కమిటీ సహకారంతో పాటు సిబ్బంది కేశవ్ సార్ మహేష్ సార్ సహాయంతో మస్తాన్వలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం డి ఎస్ అమన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సమానులే మతం కులం అనే భేదాలు లేకుండా మానవత్వమే మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం వసుధైవ కుటుంబకం అనే భావంతో ప్రతి మనిషిని మా కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు అలాగే ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కడైనా అనాధ మృతదేహాలు ఉన్నా వెంటనే అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్‌కు సమాచారం అందించాలని వారు బాధ్యతగా అంత్యక్రియలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం డి ఎస్ అమన్ క్యాషియర్ అర్షాద్ బ్లడ్ ప్రెసిడెంట్ సాదిక్ ముబారక్ ఖాజీ సాబ్ నూర్ మొహమ్మద్ సుల్తాన్ రిహాన్ ఫయాజ్ అంబులెన్స్ డ్రైవర్ తోసిఫ్ రహీం మరియు ఇతరులు పాల్గొన్నారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వానికి ప్రతీకగా నిలిచింది పలువురు ప్రశంసించారు

## నీలమణి దుర్గమ్మ అన్నదానానికి భారీ విరాళం ఇచ్చిన శాసనపురి గోపికృష్ణ.





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం:** స్థానిక శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రత్నాలపేటకు చెందిన భక్తుడు శాసనపురి గోపికృష్ణ రూ. 1లక్ష 1 వెయ్యి116 విరాళంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ఈ విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావుకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దైవకార్యాలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం చైర్మన్ సన్యాసిరావు మాట్లాడుతూ.. దాత కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## దొడియం హెల్త్ క్లినిక్‌లో సిబ్బంది కొరత

**వైద్య సేవలు లేక ప్రజల ఇబ్బందులు**

**చుట్టుపక్కల గ్రామాలు కూడా క్లినిక్‌పైనే ఆధారం**

**నెలకు ఒక్కసారి వచ్చే అంబులెన్స్‌పైనే రోగుల ఆశ**




**మార్చి 31 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో ప్రస్తుతం నర్సులు, సచివాలయం నర్సులు, ఎం ఎల్ హెచ్ పి అందుబాటులో లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు సరైన సమయంలో వైద్య సేవలు అందక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామస్తుల ప్రకారం గతంలో క్లినిక్‌లో సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేవారని తెలిపారు. ముఖ్యంగా సచివాలయం నర్స్ జ్యోతి గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను ఎంతో శ్రద్ధగా చూసుకునేవారని స్థానికులు గుర్తుచేసుకున్నారు.అలాగే ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా నియమించిన నర్స్‌కు సరైన బస్ సౌకర్యం లేకపోవడంతో తరచూ క్లినిక్‌కు రావడం కష్టమవుతోందని సమాచారం. దీంతో గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందడం లేదని స్థానికులు చెబుతున్నారు.దొడియం హెల్త్ క్లినిక్‌పై పరిసర గ్రామాలైన ముక్కబావిపల్లి, నక్కవానిపల్లి, మురపంది ,బుచ్చంపల్లి గ్రామాల ప్రజలు కూడా ఆధారపడి ఉన్నారు. అయితే క్లినిక్‌లో సిబ్బంది లేకపోవడంతో ఈ గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నెలకు ఒక్కసారి వచ్చే అంబులెన్స్‌పైనే వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి దొడియం హెల్త్ క్లినిక్‌లో తగిన సిబ్బందిని నియమించి గ్రామ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- పల్లెల్ని అందమైన పల్లెలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు
- నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న పల్లెల్ని అందమైన పల్లెలుగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలో గ్రామంలో రూ.1 కోటి 34 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.ఆముదాలవలస నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అద్భుతమైన రోడ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు.గ్రామీణాభివృద్ధి కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు . గ్రామాల్లో రహదారులు, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. లైధాశీ గ్రామంలో గత ప్రభుత్వ





కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే గ్రామానికి కావలసిన సీసీ రోడ్లు , కాలువలు నిర్మాణం చేయడం వలన గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.అలాగే భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి మౌలిక వసతులను బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, లైదాం సర్పంచ్ రామకృష్ణ , తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు , జిల్లా టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--ఎమ్మెల్యేకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఘన స్వాగతం
--పెద్దనాపల్లిలో పంచాయతీకి ప్రహరీ గోడ,స్మశాన వాటిక..
--యర్రవరంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టైల్స్ రోడ్డు ప్రారంభం..
--స్వచ్ఛ రథం, 4 పంచాయతీలకు ట్రాక్టర్ ట్రక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కాకినాడ జిల్లా మార్చి 31( ప్రజా జ్యోతి స్టాప్ రిపోర్టర్)** ప్రత్తిపాడునియోజకవర్గం,ఏలేశ్వరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీతో కలిసి ప్రారంభించారు. ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులతో పెద్దనాపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రహరీ గోడను,అలాగే రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటిక వద్ద భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.అలాగే యర్రవరం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన టైల్స్ రోడ్డును ఆమె ప్రారంభించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఏలేశ్వరం మండలానికి వచ్చిన స్వచ్ఛ రథం,నాలుగు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల ట్రక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామరాజు వర్మ,సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాశ్,సుంకర సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,నాయకులు పెంటకోట మోహన్, అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, పసల సూరిబాబు,బ్యాంక్ రాజు,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,సూతి బాబులు ,అరక రాజు,అవసరాల సూర్య ప్రకాశ్,గంగిరెడ్ల మణికంఠ, జిగటాపు సూరిబాబు పలివెల శ్రీనివాస్ సిరిపురం శివ, నూకతాటి ఈశ్వరుడు పెంటకోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలపాడు మైనింగ్ తవ్వకాలు కోసంచీకట్లో సంతకాల సేకరణ అభ్యంతరం వ్యక్తం చేసిన యువకులు మైనింగ్ భూ పట్టా హక్కుదారులు అప్రమత్తం .



**అనంతగిరి మండలం. మార్చి 31. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. నిమ్మలపాడు మైనింగ్ ను దక్కించు కోవాలని కొందరు బడా వ్యాపారులు రాత్రులు. పగలు లేకుండా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మీ పంచాయతీ నీ అభివృద్ధి చేస్తాం ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తాం ఇలా కల్లబొల్లి మాటలు చెప్పి మైనింగ్ దోచుకుపోతున్నారు తప్ప. పంచాయతీ అభివృద్ధి కిసహకరించిన దాఖలు లేవు ఇది సత్యంఈ విషయం పంచాయతీ ప్రజలు గమనించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం వలసి పంచాయతీ నిమ్మలపాడు. రాళ్ల గరువు.కరకవలస గ్రామాల రైతులకు సంబంధించి నా భూములలో అపారమైన ఖనిజ సంపద ఉంది సంపదను దోచుకోవాల నే ఉద్దేశంతో కొందరు మైనింగ్ వ్యాపారులు రాత్రి. పగలు ప్రజల చుట్టూ తిరుగుతూ కల్లబొల్లి మాటలు చెప్పి కొంత ధనాన్ని ఎరచూపి దొంగ సంతకాలు చేపడుతున్నట్లు సమాచారం అయితే ఇటువంటి అక్రమ వ్యాపారాలు చేతుల్లో మోసపోకుండా మైనింగ్ భూ హక్కుదారులు చాలా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది. ప్రజలారా ఒక విషయం గమనించాలి మధ్యవర్తులు మాటలు నమ్మి ఎటువంటి చీకటి సంతకాలు చేసిన చివరకు నష్టపోయేది స్థానిక ప్రజానికమే ప్రస్తుతం నిమ్మలపాడు మైనింగ్ కొంత భాగం ఇద్దరు వ్యక్తుల పేరుమీద మైనింగ్ లిజ్ అనుమతులు ఉన్నాయి. అనుమతులు ఉన్నప్పటికీ సంతకాలు సేకరణ చేపట్టి మరో వ్యాపారికి మైనింగ్ అప్పగించేందుకు కొందరు మధ్యవర్తులు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజలు వాస్తవాలను గమనించాలనేఉద్దేశంతో ఈ సమాచారం అందిస్తున్నాం. ఇట్లు విలేకరులసంఘం ప్రతినిధులు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా.

**అంగన్వాడి ఫ్రీ స్కూల్ లకు వేసవి సెలవులను మంజూరు చేయాలి.**



**గోపవరం మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్)** 2026 మార్చి 31మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బద్వేలు సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు కోడూరు సుభాషిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచుతామని అంగన్వాడీల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన అంగన్వాడీల జీతాలు పెంచకపోవడం తదితర సమస్యలు పరిష్కరించక పోవడం దారుణమని కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, అంగన్వాడి ప్రీస్కూల్ లకు కూడా వేసవి సెలవులు ఇవ్వాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, మినీ సెంటర్ ను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని తదితర న్యాయమైన సమస్యలను పరిష్క రించే దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలం లో మరో సమ్మె పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు ఆర్. హుసేనమ్మ, నాయకురాలు కళావతి, జయ ప్రద, అరుణమ్మ, కె.వి సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరపాలక సంస్థ చరిత్రలో రికార్డు స్థాయి పన్ను వసూళ్లు

**రూ.63 కోట్లకు పైగా ఇంటి పన్ను -- రూ.12 కోట్లకు పైగా నీటి పన్ను వసూలు**

**కడప, మార్చి 31 (ప్రజాజ్యోతి):** కడప నగరపాలక సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు నమోదయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.63 కోట్లకు పైగా ఇంటి పన్ను, అలాగే రూ.12 కోట్లకు పైగా నీటి పన్ను వసూలు చేయడం ద్వారా నగరపాలక సంస్థ ఒక కీలక మైలురాయిని అధిగమించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు రూ.12 కోట్ల మేర అదనంగా పన్ను వసూలు కావడం విశేషమని అధికారులు తెలిపారు. ఈ విజయానికి నగరపాలక సంస్థ అధికారులు, వార్డు కార్యదర్శులు, సిబ్బంది సమిష్టి కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు.పన్ను వసూళ్లలో ఈ పెరుగుదల నగర అభివృద్ధికి మరింత బలం చేకూరుస్తుందని, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య సేవలు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు కమిషనర్ తెలిపారు. స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి సహకరించిన నగర ప్రజలకు కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు.




## డ్రిప్పుకు నిప్పు అంటించిన గుర్తుతెలియని దుండగులు

**రైతుకు లక్ష రూపాయల ఆస్తి నష్టం..**



**కంబదూరు మార్చి 31 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని కే ఐపార్సపల్లి గ్రామానికి చెందిన పాతన్ననాయక్ అనే రైతుకు సంబంధించిన డ్రిప్పుకు నిప్పు పెట్టిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది రాత్రి గుర్తు తెలియని దుండగులు ఎవరో నిప్పు పెట్టడం జరిగిందన్నారు.రైతు తెలిపిన వివరాల మేరకు ఉదయం తన తోటలో చెట్లకు నీరు పోయాలని వెళ్లగా చిన్నగా పొగ వస్తున్నది గుర్తించి అక్కడికి వెళ్లి చూడగా డ్రిప్పు అంత కాలి బూడిద అయిపోయిందన్నారు పొలంలోనే ఒక బండమీద మూడు ఎకరాల లోనే డ్రిప్పును ఒకే చోట అమర్చడం జరిగింది ప్రస్తుతం వేసవికాలంలో పంటలు సాగు చేయనందున ఒకే చోట డ్రిప్పు సమకూర్చుకున్నాడు సుమారు దాని విలువ లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపాడు. పంట సాగు చేసుకోవాలంటే ఎలా చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతు ఉన్నాడు డ్రిప్పు నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు తోటి రైతులు తెలుపుతున్నారు.

## రాళ్ల అనంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు..

**భోజనం మెనూ పాటించలేదు అంటూ నిర్వాహకులపై ఆగ్రహం.**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థులకు యోగా మ్యాట్లు అందజేసిన ఎమ్మెల్యే**



**కంబదూరు మార్చి 31 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండలంలోని రాళ్లనంతపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.తరగతి గదులను, కూలీపోయిన ఫ్లోర్ లను పరిశీలించి విద్యార్థుల మధ్య కూర్చుని వారి సమస్యలను, భోజనం గురించి, చదువు, పుస్తకాలు, యూనిఫామ్ గురించి అడిగి తెలుసుకోగా విద్యార్థులు మార్నింగ్ స్కూల్ కావున తమకు మధ్యాహ్న 12.30 తరువాత భోజనం పెడుతున్నారని దాని వల్ల మాకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ప్రతి గదిని, వంటకు వాడే బియ్యం, సరుకులు, కోడిగుడ్లు, వంట గది అందులో నేడు చేసిన వంటను తనిఖీ చేశారు.నేటి మెనూ పులిహోర, టమోటా చెట్ని, ఎగ్ ఫ్రై ఇవ్వాల్సి ఉండగా పులిహోర సరిగా లేదని వంట నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే స్వయంగా ప్లేట్ కడుక్కుని, విదద్యార్థుల మధ్య కూర్చుని భోజనం తిన్నారు.అందులో కూడా నాణ్యత తక్కువగా ఉందని ఇక నుంచైనా మంచిగా చేయాలని, అలాగే ఎగ్ ఫ్రై చేయాల్సి ఉండగా ఉడకపెట్టిన గుడ్డు పెట్టడంతో మెనూ ఎందుకు పాటించలేదని అడగ్గా సమాధానం చెప్పలేదు.అనంతరం గతంలో పాఠశాలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థులు తమకు యోగా చేసుకునేందుకు అవసరమైన మ్యాట్లు అందించాలని కోరగా నేడు విద్యార్థులకు 80 యోగా మ్యాట్లు 26 వేల రూపాయల స్వంత నిధులతో అందజేశారు.

## ఫైల్ నెంబర్ 1 ఫోటో రైట్ అప్. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు.

**గిరిజనులకు హెల్త్ కార్డులు పంపిణీ.**



**ముత్తుకూరు, మార్చి 31( ప్రజా జ్యోతి )** సింహపురి వైద్య సేవ సమితి, జయభారత్ హాస్పిటల్ సౌజన్యంతో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముసునూరు వారి పాలెం పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గిరిజన సంఘంలో ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిశెట్టిపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 5 ను కబ్జాదారుల నుంచి కాపాడి అర్హులకు ఇవ్వాలి:సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మార్చి 31** బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టి పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ ఐదును ఆక్రమణదారుల నుండి కాపాడి అర్హులకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ నాగేశెట్టిపల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 5 నందు 1996 సంవత్సరంలో ఎస్సీలకు అక్కడ డి పట్టాలు మంజూరు చేయడం జరిగింది . అయితే ఎస్సీలు జీవనోపాధి రీత్యా వేరే గ్రామాలకు వెళ్లడంతో ఆ భూమిపైన కన్నేసిన కొందరు భూకబ్జాదారులు అక్రమంగా ఆన్లైన్ చేసుకొని ఈ పొలం మాది అంటూ ఎస్సీలను బెదిరిస్తున్నారు. 1996 సంవత్సరంలో డి పట్టాలు పొందిన ఎస్సీ మాదిగలకు చెందిన పొలాన్ని వారికె ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు ఆక్రమాదారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాల ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం





- గ్రామాల్లో మాలిక వసతుల అభివృద్దే ప్రధాన లక్ష్యం
- గ్రామాల ప్రగతికి రహదారులు ప్రాణాధారం
- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నాణ్యమైన రోడ్ల నిర్మాణాలు
- ప్రతీ పంచాయతీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తా
- ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు

**ఎచ్చెర్ల , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే ఎచ్చెర్ల నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం ఆరంభమైందని స్తానిక ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు అన్నారు. రణస్థలం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా చేపట్టిన ,కరిమజ్జి వారి ఇంటి దగ్గర ,మహాదాసు రమణయ్య రామ్ పంతులు ఇంటివైపు ,బావరాజుపాలెం లో స్మశాన వాటికకు వెళ్లే రోడ్ ,రావాడ రోడ్, ఎమ్మార్వో ఆఫీస్ రోడ్ ను కలిపే సీసీ రోడ్ తో పాటు రామాలయం ఎదురుగా ఉండే రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈయనతో పాటు రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీవి రాజేంద్ర ప్రసాద్ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు ,ప్రారంభోత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు .కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మరుక్షణం నుండే వందల సంఖ్యలో రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మాలిక వసతుల అభివృదే ప్రభుత్వ ప్రద ఉద్దేశ్యమన్నారు. ముఖ్యంగా రహదారులు గ్రామాల ప్రగతికి ప్రాణాధారమని నాణ్యమైన రోడ్ల నిర్మాణం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. దీంతో వ్యవసాయ వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రతీ మండలం లో ,ప్రతీ పంచాయతీకి అవసరమైన రోడ్డు నిర్మాణాలు చేపట్టి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా రోడ్లు త్రాగునీరు విద్యుత్ , విద్యా,వైద్య రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ మాజీ సర్పంచ్ మహాదాసు రమణయ్య మండపాక కనకారావు ,డి.జి.ఎం ఆనంద్ రావు పిసిని జగన్నాధం నాయుడు కరిమజ్జి చంద్రునాయుడు కెల్ల హేమంత్ , కేలం వెంకటరావు కెల్ల లక్ష్మునాయుడు డీలర్ వెంకటరావు రత్నం పెద్ది చిన్నారావు కుప్పిశెట్టి లక్ష్మణ వాళ్లే రమణ కూటమి నాయకులు, వార్డ్ నెంబర్లు, గ్రామ పెద్దలు మహిళలు ,యువత పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్**

**గొడుగులతో వినూత్న నిరసన చేపట్టిన సిపిఎం**

**ప్రజా జ్యోతి- మార్చి 31** ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠం లో బస్ షెల్టర్ లేక భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందులను గమనించి వెంటనే మఠం 5,రోడ్ల సెంటర్ లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మఠం 5,రోడ్ల సెంటర్ లో గొడుగులు, ధాన్యంపట్ట, నీడగా పెట్టుకుని వినూత్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలసి వారు మాట్లాడుతూ భూత భవిష్యత్తు వర్తమాన కాలాలను తత్వాల ద్వారా ప్రపంచానికి తెలియజేసి కాలం మార్పును ప్రపంచానికి చూపిన యోగి, కులం గోడలను కూల్చిన భోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారు సజీవ సమాధి వహించిన గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం అని వారన్నారు. ఇటువంటి పుణ్యక్షేత్రంలో బస్సు షెల్టర్ లేక వివిధ రాష్ట్రాల నుండి దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులు భక్తులు, మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో రొడ్ల వెడల్పు సందర్భంగా బస్ షెల్టర్ తొలగించారని త్వరలోనే మరో షెల్టర్ ఏర్పారు చేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచాయని గత ప్రభుత్వం పోయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే గారు బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని పత్రికా ముఖంగా తెలిపి నెలలు గడుస్తున్నాయని, షెల్టర్ ఏర్పాటు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీనికంతటికీ కారణం కూటమి నాయకుల మధ్య ఉన్న వైరుధ్యాలు వ్యక్తిగత ప్రాకులాటే కారణమని సోషల్ మీడియాలో రోజువారి కథనాలు వస్తున్నాయని వారు గుర్తు చేశారు. షెల్టర్ లేని కారణంగా భక్తులు, యాత్రికులు టి అంగల్ల దగ్గర పండ్ల బండ్ల దగ్గర పందులు, ఆవులు, కుక్కలు, తాగుబోతులతో ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ బక్తితో వచ్చిన వారు ఉసూరుమంటూ తిరుగు ప్రయాణం అవుతున్నారని వారు ఆవేదనవెళ్ళ బుచ్చారు. వెంటనే ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తాత్కాలిక బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భిక్షాటన ద్వారానైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మం డల కమిటీ సభ్యులు సాన గోవిందస్వామి, రెబ్బా నరసింహులు, రాహుల్, భాస్కర్, ఆంజనేయులు అరవింద్, దేవా గుర్రయ్య, రమణ,కేశవ, శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం తరపున ఏడవ సంవత్సరం అన్నా క్యాంటీన్ వద్ద మంగళవారం మంచినీటి చలివేంద్రాన్ని ఆర్డిఓ చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు, చలివేంద్రానికి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డీవో చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి చలివేంద్రం నిర్వాహకులు వల్లశీ కొండు వెంకటరమణ, భూమి రెడ్డి వెంకటేష్, కె,వి సుబ్బారావు, సి,వి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సుధాకర్ తోపాటు పలువురు సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు, అనంతరం చలివేంద్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మండుతున్న వేసవి నీ దృష్టిలో పెట్టుకొని బద్వేల్ పట్టణంలోని ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, గత ఏడు సంవత్సరాలుగా నిరంతరాయంగా వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమన్నారు, మంచినీటి చలివేంద్రాలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట ఇటువంటి చలివేంద్రాలు సామాన్యులకు ఎంతో మేలు చేస్తాయన్నారు, పేదలు డబ్బులు పెట్టి నీరు తాగాలంటే కొనుగోలు చేసే శక్తి లేని నిరుపేదలు కార్మికులు రోజువారి కూలీలు కు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం ఒక గొప్ప వరప్రసాదం లాంటిది అన్నారు, సామాజిక బాధ్యత దప్పిక తీర్చడం పరమార్థం అనే ఉద్దేశంతో ఏడేళ్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సమాజంలో ఇతరులకు స్ఫూర్తిని ఇస్తుందని భక్తితో పాటు సామాజిక సేవను జోడించడం ఈ దేవాలయం కమిటీ సభ్యులను వారు అభినందించారు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరికొందరు ముందుకు వచ్చి పట్టణంలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందుకు సహకరించిన దాతలకు వారు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ విద్యుత్ శాఖ ఏఈ మేరీ షర్మిల రాణి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య ప్రముఖులు ఎస్.వి సుబ్బారావు, పెద్దశెట్టి రిషికేశ గుప్తా, పబ్బతి సత్యనారాయణ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం,ఆవులేటి శేఖర్ రాయల్, రాజు, వల్లం కొండు రాఘవేంద్ర, సుబ్బు మడపూర్ హరి,సాయి, బంటు, మున్సిపల్ కార్మికుల మేస్త్రి కాలువ నాగేంద్రబాబు, డీపీఎఫ్ నాయకులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# 'జీరో పావర్టీ - పి4' మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా ?టిడిపి నేత పి4 మార్గదర్శి రెడ్డి అమర్నాథ్ చౌదరికి సన్మానం

**కాకినాడ జిల్లా మార్చి 31( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పి4 మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే పి4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

**సేవకు గుర్తింపు - అమర్నాథ్ చౌదరికి సన్మానం..**

ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంకు చెందిన టిడిపి నేత, పి4 కమిటీ మార్గదర్శి రెడ్డి అమర్నాథ్ చౌదరి చేస్తున్న సామాజిక సేవలను ఎమ్మెల్యే సత్య ప్రభ ఈ సందర్భంగా కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు, వ్యక్తిగత స్థాయిలో నిరుపేదలను ఆదుకుంటున్న అమర్నాథ్ చౌదరిని ఎమ్మెల్యే సత్యప్రభ ఘనంగా సన్మానించారు. అలాగే, పి4 అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న వివిధ శాఖల అధికారులు, రాజకీయ ప్రతినిధులను కూడా ఆమె గౌరవించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పెంటకోట మోహన్, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, రీసు సత్తిబాబు, లొ0డ లోవరాజు, పూట్ట వీర్రాజు చౌదరి, లొ0డ వెంకటేష్, పంది నవీన్, బాతు నాగేశ్వరరావు, పంచదారల నాగు, కుండ్ల అప్పారావు, పాటు పలువురు అధికారులు, కూటమి కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## సూర్యలంక బీచ్‌కు కొత్త రూపం.. అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష




**బాపట్ల మార్చి 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సోమవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీచ్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా జరుగుతున్న సివిల్ పనులు, సుందరీకరణ కార్యక్రమాలు, పర్యాటకులకు అందుబాటులో ఉండే మౌలిక వసతుల ఏర్పాటుపై ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని, పనుల్లో ఎక్కడా నాణ్యత లోపం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా బీచ్‌ను అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. సూర్యలంక బీచ్‌ను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనికి అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యాటకులకు భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పర్యాటక శాఖ, రెవెన్యూ, పంచాయితీ రాజ్, ఫారెస్ట్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు కంచికామాక్షి ఏకాంబరేశ్వర కళ్యాణ మహోత్సవం

- భక్తులు కల్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి
- కంచికామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల ఆలయంలో ఏకాంబరేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని నేడు బుధవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు,అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ తెలిపారు. సింహాద్రి ధనుంజయ రావు లీలా దంపతుల సౌజన్యంతో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. పురోహితుల వేద మంత్రూర్చనల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ గురుకుల పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థి కె. మోక్షిత్ నాయుడు.



**కుందుర్పి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి )** రిపోర్టర్ హేమంత్. అంబేద్కర్ గురుకుల పరీక్షల ఫలితాల లో కుందుర్పి మండలానికి చెందిన కె.మోక్షిత్ నాయుడు 4.వ తరగతి విద్యార్థి ఈ సంవత్సరం జరిగిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో భాగంగా 50 మార్కులకు గాను 41 మార్కులు సాధించి మండల టాపర్ గా రావడం జరిగింది.మా ఎంపిపిఎస్ ఎస్సీ.కాలనీ కుందిర్పి విద్యార్థి ఈ ఘనత సాధించినందుకు విద్యార్థికీ హృదయపూర్వక అభినందనలు, అలాగే తరగతికి బోధించిన ఉపాధ్యాయులు పి.ఉషారాణి, తెలుగు ఎస్.పద్మావతి ఈవిఎస్.కె.సుధామణి ఇంగ్లీష్ టి.వరలక్ష్మి మాథ్స్ టీచర్ కి హృదయపూర్వక ధన్యవాదములు ఁఅభినందనలు అలాగే రవికుమార్ గారికి,పార్వతి గారికి,లావణ్య గారికి ప్రత్యేక ధన్యవాదములు అలాగే మా పాఠశాలకు ప్రత్యేక సేవలు అందించిన అల్లాపురం శ్రీనివాసులుకి,విలువల బడి ఉపాధ్యాయులు బండి రఘువారన్ కి ప్రత్యేక ధన్యవాదములు. అలాగే మా పాఠశాలకు ముందుగానే గురుకుల మెటీరియల్ అందించిన జయన్న గారికి ప్రత్యేక ధన్యవాదముల.

## టిడిపిలో బగ్గుమన్న భార్గవిభేదాలు

**ఎమ్మెల్యేకు మాస్ వార్నింగ్ ఇచ్చిన టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాచాని సోమనాథ్**



**ఎమ్మిగనూరు మార్చ్ 31(ప్రజా జ్యోతి ):**స్థానిక పట్టణంలో టిడిపిలో వర్గ విభాగాలు తారస్థాయికి చేరాయి అని మాచాని సోమనాథ్ అన్నారు. మా కుటుంబ విషయాలకి వస్తే సహించేది లేదు, చేనేతలకు భోజనం పెడితే కూడా విమర్శిస్తారా,ప్రజా ప్రతినిధిగా మీ స్థాయికీ తగ్గి మాట్లాడ్డం సరికాదు,చేనేత సొసైటీ ఆఫ్ కోలో విలీనం కాకుండా 19 ఎక్కించుకున్న మాచాని కుటుంబం.మా కుటుంబం ప్రచారం చేయకపోతే మీ నాన్న మంత్రి అయ్యేవారు వారు కాదు, 2009, 2012లో మా తండ్రి, నేను ప్రచారం చేసినచోట మీ నాన్నకు మెజారిటీ వచ్చింది. 2009లో మీ నాన్నగారికి మీరు ప్రచారం కూడా చేయలేదు. ఎమ్మిగనూరు లో చేనేతలను దూరం చేసుకుంటున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డఅని అన్నారు..

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు:**
**ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:**
**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.**



**నిర్మల్ :** బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**మహిళలకు ఆర్థిక భరోసా మహాలక్ష్మి పథకం**
**ఉచిత బస్సు ప్రయాణం వెలకట్టలేనిది**
**మహిళా సంఘాలే అసలైన శక్తికి నిదర్శనం**
**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




**ములుగు :** ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు, మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు."గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నామని" ఒక లబ్ధి పొందిన మహిళ తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో "ఇందిరా మహిళా శక్తి" పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# పెను ప్రమాదంగా మారిన అమెరికా సామ్రాజ్యవాద పోకడలు

**యుద్ధంతో సమిదలవుతున్న అమాయకులు**
**నరమేదం జరుగుతన్నా మోడి నోరు మెదపరెందుకో**
**సహజ వనరులు దోచుకునేందుకు మావోయిస్టులపై దాడులు**
**కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలుపుకోవాలి**
**ప్రజా పోరాటాలే కమ్యూనిస్టు పార్టీకి అజెండా కావాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా**



**కొత్తగూడెం:** అమెరికా సామ్రాజ్యవాద యుద్ధ పోకడలు ప్రపంచ శాంతికి పెనుప్రమాదంగా మారుతోందని, ఈ యుద్ధం భారీ ప్రాణ నష్టానికి, ప్రాంతీయ అస్థిరత్వానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నానికి దారితీసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ఎస్ఆర్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా, ఇజ్రాయేల్ దేశాలు ఇరాన్ పై ఏకపక్ష యుద్ధం చేస్తున్నాయని, దీని వల్ల అమయాకులు సమిదలవుతున్నారని, సుమారు 3300 మందిని పొట్టన పెట్టుకున్నారని, పసి పిల్లలను కూడా వదల్లేదని మండిపడ్డారు. ఈ నరమేదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసం ఉందన్నారు. భారతదేశ నౌకాదళం పై దాడి జరిగినప్పటికీ, దేశంలో యుద్ధం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్రమోడి కనీసం నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. విదేశాంగ విధానానికి కట్టుబడ్డ మోడి మానవీయ కోణాన్ని మరిచారని చెప్పారు. అమెరికా ప్రక్కనే ఉన్న క్యూబాపై కూడా కత్తికట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ కారణంగా దేశంలో పరిస్థితులు క్రమంగా మారిపోతున్నాయని, ధరలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలతో పాటు ఇతర నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ అగార్ పేరుతో 3 వేల మంది మావోయిస్టులను ప్రభుత్వం హతమార్చిందని, కేంద్ర పోకడల కారణంగా అనేక మంది లొంగి పోతున్నారని చెప్పారు. చర్చలకు రానివ్వకుండా మారణహోమం సృష్టిస్తూ భయానక వాతావరణాన్ని కల్పించారని చెప్పారు. మావోయిస్టు రహిత భారతాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన కేంద్రం ఆ దిశగా సత్ఫలితాలు సాధించామంటూ చెప్పుకుంటుందని అన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన ఉన్న సహజ వనరులను దోచుకునేందుకు కేంద్రం మావోయిస్టులను అడవుల నుండి బయటకు పంపుతోందని, అదానీ, అంబానీలకు అక్కడి సంపదను కారు చౌకగా కట్టబెట్టేందుకు బిజిపి చూస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వల పనితీరుపై ప్రశించే వారిని అర్బన్ నక్సలైట్లు అంటూ ముద్రవేసి వేదింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే పెను ప్రమాదం ముంచుకొస్తోందని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, రైతు రుణ మాఫీ తూతూ మంత్రంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను ప్రభుత్వం నిర్లక్షం చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సేవ్ సింగరేణి పేరుతో సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం విజయ వంతమైందని, దీంతో ప్రభుత్వానికి తమ సత్తా ఎంటోచాటామని తెలిపారు. సింగరేణి కార్మికుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల విధానాన్ని అవలంభిస్తోందని తెలిపారు. రాజకీయ సయోధ్యకు తాము కట్టుబడే ఉన్నామని, కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసేందుకు వెనుకంజ వేసేదే లేదని స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, జర్నలిస్టుల సమస్యలపై శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తన గళాన్ని అసెంబ్లీలో వినిపిస్తున్నారని, చట్ట సభల్లో మన ప్రాతినిధ్యం పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిరిగా బరిలోకి దిగి తమ సత్త ఎంటో చాటామని, కమ్యూనిస్టులను తక్కువ చేసి చూసిన, మాట్లాడిన వాళ్ల నోళ్లు ఎల్లబెట్టుకునే ఫలితాలు సమిష్టిగా రాబట్టడ గలిగామన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలిపారు. జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర రావుతో పాటు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్టి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళీ, మువ్వా వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, ఎస్ కే ఫహీం దాదా డి శంకర్ బంధం నాగయ్య మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు వీడ్కోలు కార్యక్రమం

**సిద్దిపేట :** సిద్దిపేట్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. సింగీతం శంకర్ రావు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బెజ్జంకి పోలీస్ స్టేషన్ , ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. చాడ శ్రీనివాస్ సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, అభినందించి, సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన సిపి సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి

నరసరావుపేట – గుంటూరు ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మృతులను పల్నాడు జిల్లాలోని గుండాలపాడు గ్రామానికి చెందిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాద ధాటికి బాధితులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఎలా జరిగిందో దర్యాప్తు చేపట్టారు . మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో గుండాలపాడు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## రొయ్యూరు గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**మన ఊరు – మన బాధ్యత**
**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత అవసరం ఏటూరనాగారం ఎస్సై మహేష్**



**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షతన "మన ఊరు మన బాధ్యత" 99రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువత, గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంనికి స్థానిక ఎస్సై మహేష్ హాజరై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రొయ్యూర్ గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దుతూ, ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని ఎస్ఐ పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసుల పని చేస్తుందని, నేరస్తులను గుర్తించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రొయ్యూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, అన్ని రంగాల్లో రొయ్యూర్ ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు.

## హుజూర్నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**హుజూర్నగర్ ::** నూతన పాలకవర్గం హుజుర్నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. హుజుర్ నగర్ మున్సిపల్ బడ్జెట్ 2026 – 27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ పై మంగళవారం హుజుర్ నగర్ మున్సిపాలిటీ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ నిధులను సక్రమంగా వినియోగించి, సత్ఫాలితాలు రాబట్టలని కోరారు. మున్సిపాలిటీ 2026 –27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.33 కోట్లతో బడ్జెట్ రూపొందించడం జరిగిందని వివరించారు. హుజుర్నగర్ మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేసుకునేందుకు పాలక వర్గం కృషి చేయాలన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రాధాన్యత అంశాలైన త్రాగునీరు, పరిశుభ్రం, రోడ్లకు సంబంధించిన పనుల కోసం ప్రత్యేక గ్రాంట్ల నిధులను వినియోగించుకుని పూర్తి చేయాలని తెలిపారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఆర్డిఓ కు సూచించారు వార్డులలోని ముఖ్యమైన ప్రదేశాలలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తే మహిళ భద్రత కల్పించడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారుపట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్‌కు గుడ్‌బై?

## కాంగ్రెస్‌లో చేరికలు

**భైంసా:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పోట్పెల్లి గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ సర్పంచ్ బోర్రోళ్ల చరణ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ వీరి తమ అనుచరులతో కలిసి పార్టీని వీడుతూ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నిరుపేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహ నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజురా సర్పంచ్ ముత్తా గౌడ్, మన్మధ్ సర్పంచ్ లలిత భోజన్న, మాజీ జిల్లా వైస్ చైర్మన్ రాజన్న, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గీతాభవాని సాయిప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# విటమిన్ ఎ లోపం హెచ్చరిక సంకేతాలు



విటమిన్ ఎ శరీరానికి ఒక అత్యవసర పోషకం.. దీని లోపం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, దాని లక్షణాలను ముందుగానే గుర్తించడం ముఖ్యం. విటమిన్ ఎ.. అనేది మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషించే ఒక అవసరమైన ముఖ్య పోషకం.. దీనిని రెటినోల్ అని కూడా పిలుస్తారు.. ఇది మంచి కంటిచూపును కాపాడుకోవడానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కొవ్వులో కరిగే విటమిన్ ఎ.. పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ ఎ లోపం వల్ల కంటి సమస్యలు, తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు, పొడి చర్మం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారు విటమిన్ ఎ లోపానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. సరైన పోషకాహారం లేకపోవడం, పోషకాల కొరత, సరైన జీవనశైలి లేకపోవడం వంటివి ప్రధాన కారణాలు కావచ్చు. అందువల్ల, ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవడానికి తగినంత విటమిన్ ఎ తీసుకోవడం చాలా అవసరం. అత్యంత సాధారణ లక్షణం రాత్రిపూట దృష్టి మందగించడం లేదా దృష్టి కోల్పోవడం. కళ్లలో పొడిబారడం, చికాకు కూడా కలగవచ్చు. పొడిబారిన, నిర్జీవమైన చర్మం, పెదవులు పగలడం, జుట్టు బలహీనపడటం కూడా దీని సంకేతాలే. తరచుగా జలుబు, దగ్గు లేదా ఇన్ఫెక్షన్లు రావడం కూడా రోగనిరోధక శక్తి బలహీనపడటానికి ఒక సంకేతం కావచ్చు. కొంతమందిలో గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనికి విటమిన్ ఎ లోపంతో సంబంధం ఉండవచ్చు. ఈ లక్షణాలన్నీ ఈ ముఖ్యమైన పోషకం లోపాన్ని సూచిస్తాయి. విటమిన్ ం లోపం వల్ల ముఖ్యంగా రేచీకటి, కళ్లు పొడిబారడం, బిటాట్స్ మచ్చలు వంటి తీవ్రమైన కంటి సమస్యలు వస్తాయి. దీనివల్ల దృష్టి లోపం, చర్మం పొడిబారడం, రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల తరచుగా ఇన్ఫెక్షన్లు, పిల్లల్లో ఎదుగుదల లోపాలు కలుగుతాయని పేర్కొన్నారు. విటమిన్ ఎ లోపాన్ని సరిచేయడానికి ఆహారంలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. క్యారెట్లు, చిలగడదుంపలు, పాలకూర, ఆకు కూరలు విటమిన్ ఎ కు మంచి వనరులుగా పరిగణిస్తారు. పాలు, గుడ్లు, చేపలు కూడా ప్రయోజనకరమైనవే.సమతుల్య ఆహారం, పోషకాలు అధికంగా ఉండే రోజువారీ ఆహారం ఈ లోపాన్ని అధిగమించడానికి సహాయపడతాయి. అవసరమైతే, వైద్యుని సలహా మేరకు సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు. సరైన ఆహారం తీసుకోవడమే కాకుండా, మీ జీవనశైలి పట్ల కూడా శ్రద్ధ వహించడం ముఖ్యం. సమయానికి భోజనం చేయండి, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి. పిల్లలు, గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా వారి ఆహారంపై శ్రద్ధ వహించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా శరీరాన్ని దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.


# ఈ 3 పదార్థాలతో బీకేర్‌ఫుల్..

శరీరంలో అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి.. ఇది ఎన్నో విధులను నిర్వహిస్తుంది.. అయితే.. ఈ రోజుల్లో కాలేయ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. అందువల్ల, ఆరోగ్యకరమైన కాలేయాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం.ఉరుకులు పరుగుల జీవితంలో కాలేయ (లివర్) సంబంధిత సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణాలు పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు.. జంక్ ఫుడ్ వినియోగం పెరగడం. శరీరంలో కాలేయం ఒక కీలకమైన.. ముఖ్యమైన అవయవం. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడం, జీర్ణక్రియకు సహాయపడటం, అవసరమైన పోషకాలను నిల్వ చేయడం వంటి పనులు చేస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయకపోతే, అది ఫ్యాటీ లివర్, హెపటైటిస్, కాలేయ నష్టం వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన కాలేయాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం.. మంచి అలవాట్లు అవసరం. ఆహారం విషయంలో నిర్లక్ష్యం కాలేయంపై అధిక ఒత్తిడిని కలుగజేసి , క్రమంగా దాని సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. అందువల్ల, మన దినచర్యలో సమతుల్య ఆహారాన్ని చేర్చుకోవడం, హానికరమైన ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం. లేడీ హార్డింగ్ హాస్పిటల్‌లోని వైద్య విభాగం డైరెక్టర్, హెచ్‌ఓడి అయిన డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కాలేయం ఆరోగ్యం కోసం కొన్ని ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలని.. ముక్యంగా.. మూడు విషయాలను నివావరించాలన్నారు. కాలేయాన్ని కాపాడుకోవాలంటే, ముందుగా వేయించిన, నూనెతో కూడిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇవి కొవ్వు పేరుకుపోవడానికి, ఫ్యాటీ లివర్ అభివృద్ధికి దోహదం చేస్తాయి. రెండవదిగా, అధికంగా తీపి పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే ఆహారాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి దోహదపడటమే కాకుండా, ఇన్సులిన్ నిరోధకతకు కూడా కారణం కావచ్చు. మూడవదిగా, ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాలలో నిల్వచేసే పదార్థాలు, హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి కాలేయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ మూడు ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు బలహీనపడి, తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, వాటికి దూరంగా ఉండటమే ఉత్తమమైన మార్గం.



# ఈ టిఫిన్ తింటే ఆరోగ్యానికి తిరుగుండదు

గోధుమల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. డైలీ గోధుమ రవ్వ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు డైటీషియన్లు.. ఇది బరువు తగ్గడానికి, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు ఉన్నవారికి అనుకూలం. గోధుమ రవ్వలో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉండి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తక్కువ క్యాలరీలతో పోషకాలను అందిస్తుంది. గోధుమ రవ్వ తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవును.. మనం నిత్యం తీసుకునే ఆహారంలో గోధుమ రవ్వ ఉప్మా కూడా ఒకటి. చాలా మందికి గోధుమ రవ్వతో చేసే ఉప్మా అంటే ఇష్టం. అయితే, దీనితో కేవలం రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య లాభాలున్నాయి. ఈ గోధుమ రవ్వతో చేసే ఆహారం డయాబెటిక్స్, రక్తపోటు, గుండె జబ్బులు వంటి ఏ సమస్య ఉన్నవారైనా తీసుకోవచ్చు. దీనికి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు. అంతేకాకుండా, గోధుమ రవ్వ వల్ల బరువు కూడా తగ్గవచ్చు. ఇందులో ముఖ్యమైన ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక ఉత్తమ ఎంపిక. గోధుమ రవ్వ ఉప్మాను కాయగూరలు అన్నీ వేసి చేస్తారు.. కాబట్టి ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బరువు తగ్గాలనుకునే వారు గోధుమ రవ్వ ఉప్మాను మంచిగా.. తినవచ్చు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావం కలుగుతుంది. దీంతో ఇతర అల్పాహారాలు, అనవసరమైన పదార్థాలు తినకుండా ఉండవచ్చు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. గోధుమ రవ్వలో పుష్కలంగా ప్రోటీన్లు ఉంటాయి. అలాగే, గోధుమ రవ్వతో తయారు చేసే ఆహార పదార్థాలు ఏవైనా సంతోషంగా తీసుకోవచ్చు. ఇలా కొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. గోధుమ రవ్వ నెమ్మదిగా జీర్ణమవుతుంది కాబట్టి త్వరగా ఆకలి అనిపించదు. దీంతో ఇతర పదార్థాలు కూడా తినలేము. అయితే, కొంతమందికి గోధుమ రవ్వతో జీర్ణ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలాంటి వారు దీనిని దూరంగా ఉండటమే మంచిది. గోధుమ రవ్వలో ఫైబర్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీర్ణవ్యవస్థ సజావుగా జరగడానికి ఇది సహాయపడుతుంది. అలాగే, శరీరంలో అన్ని భాగాల విధులు సరిగ్గా నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. డయాబెటిక్స్ ఉన్నవారు గోధుమ రవ్వను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలలో ఎలాంటి మార్పులు రావు. ఆహారాన్ని చక్కెరగా మార్చకుండా గోధుమ రవ్వ చేస్తుంది కాబట్టి ఎలాంటి డౌట్స్ లేకుండా దీనిని తీసుకోవచ్చు.




# ఇన్ని రోజులు ఇది తెలియలేదే..



నిత్యం వంటింట్లో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి, పనులను సులభతరం చేసుకోవడానికి కొన్ని అద్భుతమైన చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా నిమ్మకాయలు త్వరగా ఎండిపోకుండా ఉండాలంటే.. ఆ వివరాలు ఏంటో తెలియాలంటే.. కచ్చితంగా ఈ స్టోరీపై ఓ లుక్కేయండి మరి. ఖరీదైన వస్తువులతోనే కాకుండా, ఇంట్లో లభించే సామాన్యమైన వస్తువులతో కూడా వంటగదిని, ఇంటిని అద్భుతంగా నిర్వహించుకోవచ్చని ఈ చిట్కాలు నిరూపిస్తున్నాయి. ముఖ్యంగా నిమ్మకాయలు త్వరగా ఎండిపోకుండా ఉండాలంటే, మనం వాడి పారేసే ఖాళీ నూనె ప్యాకెట్లలో వాటిని ఉంచి ఫ్రిజ్‌లో భద్రపరచాలి. ప్యాకెట్‌కు ఉండే కొద్దిపాటి నూనె జిగురు నిమ్మకాయలపై పొరలా ఏర్పడి, గాలి తగలకుండా చేసి దాదాపు నెల రోజుల పాటు తాజాగా ఉంచుతుంది. అలాగే, వంటింట్లో అత్యంత ఎక్కువగా వాడే చాపింగ్ బోర్డులపై పేరుకుపోయే జిడ్డు, బ్యాక్టీరియాను వదిలించడానికి నిమ్మచెక్కపై కొద్దిగా ఉప్పు, వంట సోడా వేసి రుద్దడం వల్ల అవి కొత్తవాటిలా మెరుస్తాయి. ఫంగస్ చేరకుండా ఉండాలంటే వారానికి ఒకసారి వీటిని ఎండలో ఉంచడం మంచిది.తేనె సీసాలో చీమలు చేరడం అందరికీ ఎదురయ్యే పెద్ద సమస్య. దీనికి పరిష్కారంగా తేనె డబ్బాలో నాలుగు ఐదు మిరియాలు వేస్తే, ఆ ఘాటుకు చీమలు దరిచేరవు. ఇక పర్యావరణానికి మేలు చేస్తూ, పాత ప్లాస్టిక్ బాటిళ్లను పారేయకుండా వాటి పైభాగాన్ని కత్తిరించి స్పూన్ హోల్డర్‌గా మార్చుకోవచ్చు. బాటిల్‌కు చిన్న రంధ్రం చేసి సింక్ పక్కన వేలాడదీస్తే, కడిగిన స్పూన్లు, ఫోర్కులు అందులో వేసుకోవడానికి వీలుగా ఉంటుంది. ఇది ఖర్చు లేని గొప్ప ఐడియా. ఆరోగ్య విషయానికి వస్తే, ఋతుక్రమ సమస్యలతో బాధపడే మహిళలకు వాము నీరు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఒక గ్లాసు నీటిలో ఒకటిన్నర స్పూన్ వాము వేసి సగం అయ్యే వరకు మరిగించి, దానికి బెల్లం లేదా తేనె కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇది రక్త ప్రసరణను క్రమబద్ధం చేసి నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. చివరగా, అగరబత్తులను నేరుగా బయట ఉంచకుండా టిష్యూ పేపర్లలో చుట్టి భద్రపరచడం వల్ల వాటి సువాసన ఎక్కువ కాలం నిలిచి ఉంటుంది. ఈ చిన్నపాటి గృహ చిట్కాలు పాటించడం వల్ల మన సమయం ఆదా అవ్వడమే కాకుండా, రోజువారీ పనులు ఎంతో సులభతరం అవుతాయి. వీటిని పాటించి మీ ఇంటిని ఆరోగ్యంగా, అందంగా తీర్చిదిద్దుకోండి.

# ఇలా తిన్నారంటే ఆరోగ్యం గోవిందా..

పప్పుచారు, సాంబారు, రసం... దేనికైనా ఆలూ ఫ్రై మంచి జోడీ. ఇక పూరీ, పులావ్, రోటీలకు ఆలూ బెస్ట్ కాంబినేషన్. అయితే వేసవిలో బంగాళాదుంపలు తినడం ప్రయోజనకరమా లేదా హానికరమా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా.. మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా ఒకటి. రుచికరమైన కర్రీలు, ఫ్రైలు, చిప్స్... ఇంకా రకరకాల వంటకాలను వీటితో తయారు చేసుకుంటాం. అయితే ఆలూ కొందరిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను కలిగిస్తుంది. వేసవిలో బంగాళాదుంపలను తీసుకోవచ్చా? లేదో? ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో బంగాళదుంప చాలా ముఖ్యమైనవి. అయితే వేసవిలో బంగాళదుంపలను తినేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. బంగాళదుంపలను పూర్తిగా మానుకోవడానికి బదులుగా వాటిని సరైన పద్ధతిలో తినడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బంగాళాదుంపలలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. వేసవిలో వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో అంతర్గత వేడి పెరిగి, అసౌకర్యానికి దారితీయవచ్చు. అందుకే వేసవిలో బంగాళాదుంపలు తిన్న తర్వాత కొంతమందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఈ విధమైన జీర్ణ సమస్యలు ఉన్నట్లయితే బంగాళాదుంపలను మితంగా తీసుకోవాలి. వేసవిలో బంగాళాదుంప చిప్స్, వడలు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తినడం మానుకోవాలి. దానికి బదులుగా ఉడకబెట్టిన లేదా తక్కువ నూనెలో వండిన బంగాళాదుంపలను తినడం ఆరోగ్యానికి మంచిది. ఆహారంలో బంగాళాదుంపలను రోజుకు ఒకసారి లేదా పరిమిత పరిమాణంలో మాత్రమే చేర్చుకోవాలి. బంగాళాదుంపలు సమతుల్య ఆహారంలో భాగమే. అయితే వాటి పరిమాణం, వండే పద్ధతి కూడా పరిగణనలోకి తీసుకుంటేనే ఆరోగ్యానికి మేలు చేస్తాయి.



# బిజినెస్

## భెల్‌కు రూ.13,500 కోట్ల భారీ ప్రాజెక్ట్




విద్యుత్ ఉత్పత్తి ఉపకరణాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు తెలంగాణలో భారీ ప్రాజెక్టు దక్కింది. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న 3ఇ800 మెగావాట్ల సామర్థ్యం గల స్టేజ్2 సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఎన్‌టిపిసి లిమిటెడ్ నుండి సుమారు రూ.13,500 కోట్ల భారీ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ (ఎఒఎ)ను మార్చి 29న అందుకుంది. ఈ వివరాలను సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించారు. ఈ కాంట్రాక్టులో భాగంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్ (బిటిజి)ల రూపకల్పన, తయారీ, సరఫరా, స్థాపనతో పాటు సివిల్, స్ట్రక్చరల్ పనులను కూడా భెల్ చేపట్టనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అవార్డు అందిన తేదీ నుండి 62 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## మెరిసిన పసిడి.. వెలవెలబోయిన వెండి




పసిడి ప్రియులు, కొనుగోలుదారులకు బంగారం ధర షాకిచ్చింది. మంగళవారం ఉదయం బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1030 పెరిగి రూ.1,49,290కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.950 పెరిగి రూ.1,36,850కి చేరింది. ముమ్మందు పెళ్లిళ్లు చేసుకునే జంటలు బంగారం కొనుగోలు చేయాలంటే కాస్త ఎక్కువ ఖర్చు చేయాల్సిన పరిస్థితే నెలకొంది. కాగా.. వెండి ధర మాత్రం కాస్త రిలీఫ్ ఇచ్చింది. కిలో వెండిపై రూ.5000 తగ్గింది. ప్రస్తుతం వెండి ధర రూ.2,50,000గా ఉంది. సాధారణంగా డాలర్ పెరిగితే బంగారం తగ్గాలి, కానీ ఈరోజు (మార్చి 31, 2026) పరిస్థితి వేరుగా ఉంది. నిన్న డాలర్ విలువ 95 రూపాయలకు పైగానే ట్రేడ్ అయిన విషయం తెలిసిందే. ఈరోజు బంగారం ధర తగ్గుతుందని భావించిన వారికి షాక్ తగిలినట్లైంది. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలు పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి. ఇటువంటి అస్థిర పరిస్థితుల్లో షేర్లు, కరెన్సీల కంటే బంగారం సురక్షితమైనది అని భావిస్తారు. అందుకే డాలర్ పెరిగినా, ప్రపంచవ్యాప్తంగా అందరూ బంగారాన్ని కొనడం వల్ల డిమాండ్ పెరిగి ధర పెరిగింది.

# సిమ్ బైండింగ్ గడువును పొడిగించే యోచనలో కేంద్రం

కేంద్రం ప్రభుత్వం వాట్సాప్, అరట్టై, టెలిగ్రాం లాంటి మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లకు తప్పనిసరి సిమ్ బైండింగ్ గడువును పొడిగించే అవకాశం ఉంది. ఈ నిబంధనను పాటించడానికి కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు ఇవ్వాలని అధికారులు వెల్లడించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. ప్రధానంగా కంపెనీల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం, ఈ మేరకు గడువు పెంపునకు సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. 2025, నవంబర్‌లో కేంద్రం ఈ నిబంధనలు ప్రకటించింది. వీటి అమలు కోసం కంపెనీలకు మూడు నెలలు(90 రోజులు) గడువు ఇచ్చింది. అయితే, ఈ నిబంధనలు అమలులో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, టెస్టింగ్, ఓఎస్ అప్‌డేట్ లాంటి సవాళ్లు ఉన్నాయని కంపెనీలు స్పష్టం చేశాయి. వీటిని పరిష్కరించి నిబంధనల అమలుకు ఇంకా సమయం కావాలని కేంద్రానికి వివరించాయి. సిమ్ బైండింగ్ అనేది సిమ్ కార్డు ఉంటేనే వాట్సాప్, టెలిగ్రాం లాంటి యాప్స్ మొబైల్‌ఫోన్లలో పని చేసే విధానం. అంటే యూజర్ తాను వాడే ఫోన్‌లో రిజిస్టర్ చేసిన సిమ్ కార్డు ఉంటేనే ఆయా యాప్‌ల అకౌంట్లను యాక్సెస్ చేసే వీలుంటుంది. మరోవైపు, దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలకు చెక్ పెడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ(ఎంహెచ్‌ఏ) 2025 ప్రారంభం నుంచి ఇప్పటివరకు 3,962 స్కైప్ ఐడీలను, 83,867 వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే, మొబైల్, నెట్‌వర్క్ భద్రతను పెంచుతూ నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) వ్యవస్థ ద్వారా గుర్తించిన 8.45 లక్షల సిమ్ కార్డులను, 2.39 లక్షల మొబైల్ ఐఎంఈఐ నంబర్లను అధికారులు బ్లాక్ చేశారు.




# అత్యంత అధ్వాన స్థితిలోకి రూపాయి




ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో రూపాయి పతనం రోజుకో నూతన రికార్డు కనిష్టాన్ని సృష్టిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ భారత చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో పోల్చితే 95 మార్క్‌ను దాటి అత్యంత అధ్వానస్థితికి పడిపోయింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో 93.62 వద్ద రూపాయి విలువ తెరుచుకుంది. ఆ తర్వాత 165 పైసలు పతనమై 95.20 కనిష్టం వద్ద నమోదయ్యింది. తుదకు 94.78 వద్ద ముగిసింది. ఆర్థిక సంవత్సరం 2025-26లో రూపాయి విలువ ఏకంగా 10 శాతం పైగా పడిపోయింది. ఫిబ్రవరిలో 90.98 వద్ద ఉన్న రూపాయి.. ప్రస్తుతం 95 స్థాయిని తాకి నూతన కనిష్టానికి పడిపోయింది.దీంతో రూపాయి పతనాన్ని అడ్డుకోవడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీజేపీ సర్కార్ విఫలమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భారత కరెన్సీ ఇదే స్థాయిలో పడిపోతుంటే త్వరలోనే 100 మార్కుకు చేరొచ్చని అంచనాలు పెరుగుతున్నాయి. ముడి చమురు ధర బ్యారెల్‌కు 120 డాలర్లు దాటితే రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారత దిగుమతి బిల్లులు పెరగడంతో పాటుగా భారత మార్కెట్ల నుండి విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను వెనక్కి తీసుకోవడం రూపాయిని బలహీనపరుస్తోంది. భారత కరెన్సీ పతనం ఇలాగే కొనసాగితే పెట్టుబడిదారులలో అభద్రతా భావం పెరిగి మార్కెట్లలో మరింత అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉంది. 2025-26 ఆర్థికసంవత్సరపు చివరిరోజైన సోమవారం నాడు కూడా మార్కెట్‌ను యుద్ధభయం వెంటాడింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్న వార్తలతో పాటు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 22,350 పాయింట్లకు దిగువన నష్టపోయింది. మొత్తంమీద 9లక్షల కోట్ల ముదుపర్ల సంపద ఒక్కరోజులోనే ఆవిరైంది.

# స్పోర్ట్స్

# ఇంగ్లండ్ టూర్‌కు వైభవ్ సూర్యవంశీని పంపండి

భారత యువ సంచలనం, రాజస్తాన్ రాయల్స్ స్టార్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్-2026 టోర్నీని ఘనంగా ఆరంభించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం నాటి మ్యాచ్‌లో ఈ ఓపెనింగ్ బ్యాటర్ దుమ్మురేపాడు. మెరుపు అర్ధ శతకం బాది శెభాష్ అనిపించుకున్నాడు.

### ప్రశంసల వర్షం

గువాహటి వేదికగా కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు సాధించాడు వైభవ్ సూర్యవంశీ అతడి విధ్వంసకర ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లు ఉన్నాయి. ఇక వైభవ్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా రాజస్తాన్ చెన్నైపై అలవోక విజయం సాధించింది. 128 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని కేవలం 12.1 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇక ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అయితే ఓ అడుగు ముందుకేసి.. వైభవ్‌ను వెంటనే టీమిండియాకు ఎంపిక చేయాలనే ప్రతిపాదన తెచ్చాడు. క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ..




### నేనే గనుక సెలక్టర్ అయి ఉంటే

"అతడు ఎప్పుడు టీమిండియా తరఫున అరంగేట్రం చేస్తాడు? అని నేనెంతో ఆతురతగా ఎదురుచూస్తున్నాను. ఇది కాస్త తొందరపాటే అని అనిపించవచ్చు. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో అతడికి ఇదే తొలి ఇన్నింగ్స్. ఏదేమైనా కొన్ని నెలల తర్వాత టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఒకవేళ నేనే గనుక సెలక్టర్ అయి ఉంటే వైభవ్‌ను ఈ టూర్‌కు కచ్చితంగా ఎంపిక చేస్తా. ప్రస్తుతానికి అతడికి జట్టులో చేరాల్సిన అవసరం లేకపోవచ్చు. కానీ జట్టుకు అతడి అవసరం ఉంటుందేమో!.. పదిహేనేళ్ల పిల్లాడిని టూర్‌కు అనుమతిస్తారా? అంటే నేనేమీ చెప్పలేను. కానీ అతడు ఇప్పటికే ఆటగాడిగా పరిణతి సాధించాడు. టీమిండియా తరఫున కూడా కచ్చితంగా సత్తా చాటగలడు" అని మైకేల్ వాన్ పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా వైభవ్‌ను జాతీయ జట్టుకు ఎంపిక చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి కి సూచించాడు.

# ఒకే సీజన్లో 67 వికెట్లు.. అయినా పట్టించుకోరు!

గత కొన్నాళ్లుగా టీమిండియా సెలక్షన్ కమిటీ వెటరన్ పేసర్ మహ్మద్ షమీని పట్టించుకోవడం మానేసింది. వన్డే వరల్డ్‌కప్-2023లో భారత్ ఫైనల్ చేరడంలో ఈ రైటార్మ్ బౌలర్ కీలక పాత్ర పోషించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా చాంపియన్‌గా నిలవడంలోనూ షమీది ముఖ్య భూమిక. అయితే, దాదాపు మూడేళ్లుగా షమీకి టెస్టుల్లో ఆడే అవకాశం రాలేదు. ఇక వన్డేల్లో మేజర్ టోర్నీల్లో సత్తా చాటినా.. ఆ తర్వాత సెలక్టర్లు అతడిని పూర్తిగా పక్కనపెట్టేశారు. ఫిట్‌నెస్ సమస్యల వల్లే షమీని జాతీయ జట్టుకు ఎంపిక చేయడం లేదని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్వయంగా వెల్లడించాడు. కానీ షమీ మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించడమే కాకుండా.. పూర్తి ఫిట్‌నెస్‌తో దేశవాళీ క్రికెట్ బరిలో దిగి సత్తా చాటాడు. బెంగాల్ తరఫున 2025-26 సీజన్లో షమీ మొత్తంగా 67 వికెట్లు కూల్చాడు. అయినప్పటికీ టీమిండియా సెలక్టర్లు అతడి పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో రిటైర్మెంట్ ఊహాగానాలు వస్తుండగా షమీ స్పందించాడు. శుభంకర్ మిశ్రా షోలో మాట్లాడుతూ.. 'నేను అలసిపోయానని భావించిన మరుక్షణం రిటైర్ అవుతాను. అంతేగాని ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏమీ లేదు. నిజానికి రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తే మనం వెనుకబడి పోతాము. ముందుగా చెప్పినట్లు నేను అలసిపోయాను.. ఆడలేను అని భావించినపుడే నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుతానికి నేను ఆటను పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. అందుకు తగ్గట్లే సానుకూల ఫలితాలు వస్తున్నాయి' అని షమీ పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2026కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ షమీని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. 'బౌలర్‌గా వంద శాతం బాధ్యతలు నిర్వర్తించగలను. అంచనాలు అందుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాను. మిగతాదంతా నా అదృష్టం మీద ఆధారపడి ఉంటుంది. దానిని నేనైతే మార్చలేను. అంకితభావంతో ఆడటం మాత్రమే నా పని. లక్నో నన్ను నమ్మింది. కచ్చితంగా వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను" అని షమీ చెప్పుకొచ్చాడు. కాగా



టీమిండియా తరఫున 2023లో చివరగా టెస్టు ఆడిన షమీ.. 2025లో వన్డే, టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

## ఎవరు ఏమనుకుంటే నాకేంటి?

## ప్రేక్షకుల్ని మురిపించడానికి ఆడను




తనను విమర్శించే వారికి భారత మాజీ కెప్టెన్, ప్రస్తుత కోల్‌కతా నైట్‌రైడర్స్ సారథి అజింక్య రహానే గట్టి కౌంటర్ ఇచ్చాడు. తాను క్రికెట్ ఆడేది పూర్తిగా తన వ్యక్తిగతమని.. ప్రేక్షకుల్ని మురిపించడానికో.. విమర్శకులకు తానేంటో నిరూపించడానికో కాదని స్పష్టం చేశాడు. తన భవిష్యత్తుపై, రిటైర్మెంట్‌పై వచ్చే ఊహాగానాలను రహానే కొట్టిపారేశాడు. 37 ఏళ్ల రహానే గత సీజన్‌లో ముంబై రంజీ ట్రోఫీ సారథ్యం నుంచి తప్పుకున్నాడు. దేశవాళీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ నాయకుడిగా కాకుండా ఆటగాడిగానే కొనసా గాడు. దీంతో ఇక విమర్శకులు అదేపనిగా రహానే రిటైర్మెంట్ ఖాయమనే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముంబైతో మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియా సమావేశంలో దీనిపై రహానే స్పందిస్తూ 'ఎవరికి తోచింది వారు మాట్లాడుకుంటారు. ఇవేమి కొత్తకాదు కదా! దాదాపు 20 ఏళ్లుగా నా గురించి మాట్లాడుకోవడమే పనిగా పెట్టుకున్నారు. వాళ్లని అలాగే కొనసాగనివ్వండి. నేనేమో నా బ్యాటింగ్‌ను ఆస్వాదిస్తాను.

### వాళ్లనలా చూడనివ్వండి

నా ఆటతీరేంటో నాకు తెలుసు. నా ప్రదర్శన పట్ల సంతృప్తికరంగా ఉన్నాను. అంతేతప్ప నేనేంటో... నా ప్రతిభేంటో కొత్తగా ఎవరికీ చూపించుకోవడానికి ఆడట్లేదు. ప్రేక్షకులు చూస్తున్నారు. వాళ్లనలా చూడనివ్వండి. విమర్శకులు విమర్శిస్తారు. వీళ్లను అలాగే చేయనివ్వండి' అని అన్నాడు. ముంబైతో జరిగిన పోరులో రహానే మెరుపు ఫిఫ్టీతో అదరగొట్టాడు. 40 బంతుల్లో 67 పరుగులు చేసిన 'జింక్స్'... 5 సిక్సర్లు, మూడు బౌండరీలు బాదాడు. గత రెండు మూడేళ్లుగా, పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో నా బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకున్న తీరుపట్ల తానెంతో సంతోషంగా ఉన్నానన్నాడు. ఓ క్రికెటర్‌గా, బ్యాటర్‌గా ఎదగడం ముఖ్యమని, తానిప్పుడు చేస్తున్నది కూడా అదేనని రహానె చెప్పుకొచ్చాడు. ముంబైతో జరిగిన పోరులో తాము బాగానే ఆడామని, కీలకమైన తరుణంలో మరిన్ని ఎక్కువ పరుగులు చేయాల్సి ఉండగా చేయలేకపోయామని అన్నాడు.

### మా ఓటమికి కారణం అదే

'ముందుగా మేం 220 స్కోరు చేస్తే చాలానుకున్నాం. కానీ ఓ దశలో 235 నుంచి 240 పరుగులు చేస్తామని కూడా అనిపించింది. అయితే బుమ్రా స్పెల్ మా జోరుకు అడ్డుకట్ట వేసింది. అతని రెండు ఓవర్ల స్పెలే మరిన్ని పరుగులు చేయకుండా నిరోధించింది' అని రహానే అన్నాడు. అనుభవలేమి బౌలింగ్ కూడా తమ ఓటమికి కారణమని రహానే చెప్పాడు. వైభవ్, కార్తీక్ త్యాగి, ముజరబానిలు తేలిపోయారని చెప్పాడు. ముజరబానికి అంతర్జాతీయ అనుభవమైతే ఉండొచ్చు కానీ ఐపీఎల్ అనుభవమైతే లేదన్నాడు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మాయాజాలం కూడా పనిచేయలేదని, దీనివల్లే ముంబై జోరుకు ఏ దశలోనూ అడ్డుకట్ట వేయలేకపోయామన్నాడు.



# సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి సినిమాలో హీరోయిన్‌గా నయనతార!

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరో భారీ క్రేజీ కాంబినేషన్ సెట్ అయింది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా పరిచయం చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణ సంస్థకు ఇది 63వ చిత్రం కావడం విశేషం. ఈ అప్‌డేట్‌ను వెల్లడిస్తూ.. ాఎజ63 ప్రాజెక్ట్‌లోకి ది క్వీన్ అడుగుపెట్టింది.. ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లోకి నయనతారను ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చిత్ర బృందం రాసుకోచ్చింది. నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి రికార్డు స్థాయి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మరోసారి బాలీవుడ్ అగ్ర హీరో అయిన సల్మాన్ ఖాన్‌తో ఆమె జతకట్టడం భారతీయ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ముగ్గురు దిగ్గజాలైన సల్మాన్ ఖాన్, నయనతార మరియు వంశీ పైడిపల్లి కలయికలో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. దర్శకుడు వంశీ పైడిపల్లి గతంలో దళపతి విజయ్ సరసన 'వారసుడు' (వారిసు) సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన ఎలాంటి సరికొత్త కథతో చూపించబోతున్నారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.




# నేను ఈ క్యారెక్టర్ చేయగలనని నమ్మిన ప్రతీ ఒక్కరికి థాంక్యూ

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా వస్తున్న లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైన్ మూవీ 'చెన్నై లవ్ స్టోరీ'. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు.రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం..తాజాగా 'గుర్తుందా' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ తన పాత్రపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'గ్లింప్స్ రిలీజైనప్పటి నుంచి చెన్నై లవ్ స్టోరీ మూవీ మీద చాలా అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ సినిమాలో కిరణ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయన ఈ చిత్రం తర్వాత మరింత గొప్ప ఇమేజ్ తెచ్చుకుంటారు. అలాగే ఈ మూవీలో ఇంత బరువైన, ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ నేను చేయగలను అని నమ్మిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెబుతున్నా. మణిశర్మ సంగీతంలో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది.

# నా డ్రీమ్ అదే.. రాకాస ఈవెంట్‌లో నిహారిక

మెగా డాటర్ నిహారిక నటిగా రాణిస్తూనే నిర్మాతగా కూడా దూసుకెళ్తున్నారు. కమిటీ కుర్రోళ్లు మూవీ తర్వాత నిర్మాతగా బిజీ అయిపోయారు. ప్రస్తుతం తన సొంతం బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై రాకాస అనే మూవీని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా వస్తోన్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ఏప్రిల్ 03న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన నిహారిక నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది. ఇలాంటి సినిమా తీస్తున్నామనగానే చాలామంది సలహాలు ఇచ్చారని తెలిపింది. వీఎఫ్ఎక్స్ విషయంలో పెద్ద పెద్ద సినిమాలే కష్టపడాల్సి వస్తోంది.. మీది చిన్న బడ్జెట్ సినిమా.. చాలా ఇబ్బంది పెడతారు చూసుకోండని నాతో చెప్పారని గుర్తు చేసుకుంది. ఏం చేసినా మాటలు అనే వాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటానని తెలిపింది. ఓ మంచి సినిమా తీశాం.. జనాల్లోకి తీసుకెళ్లడానికి బాగా ప్రమోట్ చేస్తున్నామని నిహారిక వెల్లడించింది. ఇంటింటికి వెళ్లి సినిమా చూపించడానికి కూడా రెడీగా ఉన్నామని నిహారిక పేర్కొంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, కారు ఉండాలని ఆశిస్తున్నట్లు నిహారిక తన డ్రీమ్‌ను బయటపెట్టింది. కమిటీ కుర్రోళ్లు మూవీతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశానని నిహారిక తెలిపింది.






# ఫాంటసీ థ్రిల్లర్‌లో స్వీటీ.. ట్రైలర్ చూశారా?

బాహుబలి సినిమాలతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్న అనుష్క శెట్టి.. బరువు సమస్యల కారణంగా తర్వాత మూవీస్ చేయడం చాలా తగ్గించేసింది. అప్పుడో ఇప్పుడో అన్నట్లు చేస్తూ వస్తోంది. 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో హిట్ అందుకున్న ఈ హీరోయిన్.. గతేడాది 'ఘాటీ'తో ఘోరమైన డిజాస్టర్ చవిచూసింది. ఇప్పుడు 'కథనార్' అనే మలయాళ చిత్రంతో వచ్చేందుకు సిద్ధమైంది. ఫాంటసీ థ్రిల్లర్ స్టోరీతో తీసిన ఈ సినిమాని తెలుగు, తమిళంలోనూ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. ఇందులో అనుష్కకి రెండు మూడు షాట్స్‌కి మాత్రమే పరిమితం చేశారు. విజువల్స్ బాగున్నాయి గానీ కాన్సెప్ట్ అర్థమై అర్థం కానట్లు అనిపించింది. డబ్బింగ్‌లో ఉపయోగించిన తెలుగు పదాలు కూడా సగటు ప్రేక్షకుడికి అర్థం కాని విధంగా ఉన్నాయి. జయసూర్య హీరోగా నటించిన ఈ చిత్రంలో అనుష్క శెట్టి హీరోయిన్. ప్రభుదేవా, శాండీ మాస్టర్, వినీత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ ఏడాది జూలై ఆగస్టులో థియేటర్లలోకి మూవీ రానుందని తెలుస్తోంది. రోజిన్ థామస్ దర్శకుడు. అనుష్కకి ఇది 50వ మూవీ కావడం విశేషం.

# ఆదర్శ కుటుంబంలో అదే మెయిన్ హైలైట్..



విక్టరీ వెంకటేశ్, డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ చిత్రం 'ఆదర్శకుటుంబం'. చాలా కాలం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నాయి.అనౌన్స్‌మెంట్ నుంచే ఈ చిత్రంపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. సమ్మర్ స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ మేరకు సైలెంట్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఈ మేరకు ''ఆదర్శకుటుంబం'లో ప్రీ–క్లైమాక్స్‌లో వచ్చే స్పెషల్ కామెడీ ఎపిసోడ్ ప్రధాన హైలైట్‌గా నిలవనుందని సమాచారం. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ పంచ్ డైలాగ్స్ కలిసి మళ్లీ నవ్వుల పండుగ తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక త్రివిక్రమ్ మార్క్ రైటింగ్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ సినిమాకు బలం కానున్నాయి. సమ్మర్ రిలీజ్ టార్గెట్ చేస్తూ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు' అంటూ ఓ పోస్ట్ వైరల్ కాగా.. వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,